ప్రజాశక్తి
మంగళవారం 17 అక్టోబర్ 2023
8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

మకాంపై ముఖంచాటుకు

రియల్ కారణాలేనా ?

◆ ఇదిగో అదిగో అంటూనే.. డిసెంబర్ డెడ్‌లైన్!

◆ ఎన్నికలకు నెలలే వ్యవధి.. అయినా ప్రభుత్వం హంగామా

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

తాడేపల్లి నుంచి విశాఖకు తన క్యాంపు కార్యాలయం (మకాం) మార్చడంపై ఇదిగో...అదిగో అంటూనే మళ్లీ సిఎం వైఎస్.జగన్మోహన్ రెడ్డి ముఖం చాటేశారు. డిసెంబర్‌కు అంటూ తాజా ప్రకటన చేశారు. ఈ విషయమై విశాఖ ప్రజానీకంలో తాజాగా చర్చ సాగుతోంది. 'రియల్' కారణాలే దీనికి కారణమని పలువురు చెప్పుకుంటున్నారు. వాస్తవానికి విశాఖ పరిపాలనా రాజధాని అంటూ వైసిపి అగ్రనాయకత్వం, ఆ పార్టీ శ్రేణులూ హడావుడి చేస్తున్నప్పటికీ రాజధాని మార్చడం అన్నది హైకోర్టులో నడుస్తున్న వ్యవహారం. పరిపాలనా రాజధాని విశాఖకు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు స్టే కోసం వెళ్లినా రాలేదు. దీంతో 'క్యాంప్ కార్యాలయం' అంటూ సిఎం వైఎస్ జగన్ రెండేళ్లుగా హడావుడి చేస్తున్నారు. 2023 దసరాకు విశాఖకు సిఎం రావడం ఖాయం.. అన్నట్టుగా ప్రభుత్వ పెద్దలంతా విశాఖ



కలెక్టరేట్‌లో సమీక్షలు జరిపారు. హడావుడి చేశారు. తాజాగా డిసెంబర్ అవుటర్‌లైన్ అంటూ స్వయంగా సిఎం వైఎస్ జగన్ చెప్పారు. 2024 ఎన్నికలకు నెలల వ్యవధే మిగిలినా ఈ హడావుడి దేనికి ? అన్న ప్రశ్నలు ప్రజానీకం నుంచి వినిపిస్తున్నాయి..

పాలన షిఫ్టింగా? క్యాంపు ఆఫీసా ?

సోమవారం విశాఖలోని రుషికొండ హిల్ నెంబరు 2లో ఇన్ఫోసిస్ ఐటి కార్యాలయాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాట్లాడుతూ తాను షిప్టు అవుతున్నానంటూ ప్రకటించారు. అసలు విశాఖకు మొత్తంగా పాలన షిఫ్ట్ అవుతుందా ? ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం మాత్రమే షిఫ్ట్ అవుతుందా ? అన్న సందిగ్ధంలో ఉన్నవారికి సిఎం వైఎస్ జగన్ సోమవారం నాటి పర్యటన స్పష్టత ఇవ్వలేదన్నది వైసిపి శ్రేణుల్లోనూ కలకలం రేపుతోంది. ఆయన మాటలను బట్టి చూస్తే 'నేను వస్తాను.. విశాఖలోనే నివాసం ఉంటాను. ఇప్పటికే అధికారులు అన్నీ చూస్తున్నారు. డిసెంబరుకు షిఫ్టింగ్ విశాఖకు ఉంటుందని చెప్పారు. రెండో మాటగా సిఎంఒ, అధికారుల నివాసానికి అన్ని ఏర్పాట్లూ జరుగుతున్నాయన్నారు. సిఎం ఎక్కడుంటే సిఎంఒ కూడా అక్కడే ఉండడం వెనుక పరిపాలన కూడా ఇక్కడ నుంచే సాగుతుందా? అదే జరిగితే కోర్టు ధిక్కారం కింద రాదా? అన్న ప్రశ్నలూ పలువురి నుంచి వినిపిస్తున్నాయి. విశాఖలోని రుషికొండపై నిర్మాణం జరుగుతున్న భవనాలు సిఎం సొంత నివాసాలా ? ఆయన క్యాంపు కార్యాలయం కోసమా ? మంత్రివర్గం, అధికారులు ఉండేందుకు కార్యాలయాలా ? ఇతర భవనాలా ? అన్న స్పష్టతను సరైన విధంగా ప్రభుత్వం, మిగతా 2లో..

తీవ్ర నిర్బంధం

సిఎం పర్యటన నేపథ్యంలో సిపిఎం, ప్రతిపక్ష పార్టీల నేతలు అరెస్టు

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి, విలేకరులు

విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో సోమవారం సిఎం జగన్మోహన్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ప్రభుత్వం తీవ్ర నిర్బంధం ప్రయోగించింది. ఎన్ఎఒబి, పరవాడ ఫార్మా,



అచ్యుతాపురంలో సిపిఎం నేతలను చుట్టుముట్టిన పోలీసులు



విశాఖలో గృహ నిర్బంధంలో సిఐటియు నేత మణి

అచ్యుతాపురం సెజ్ నిర్వాసితుల సమస్యలపైనా, కాలుష్య సమస్యలు, పరిశ్రమల్లో ప్రమాదాలు, వేతన సమస్యలపైనా సిఎంకు వినతిపత్రం ఇవ్వకుండా సిపిఎం నాయకులను పోలీసులు అనకాపల్లి జిల్లాలో గృహ నిర్బంధం చేశారు. కొంతమంది నాయకులను అరెస్టు చేసి పోలీసు స్టేషన్లకు తీసుకెళ్లారు. సిఎం వెళ్లిపోయే వరకు స్టేషన్‌లో వుంచి ఆనక విడిచిపెట్టారు. నాయకుల ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరించి జల్లెడ పట్టారు. వారున్న చోటు తెలుసుకొని అరెస్టు చేశారు. కొప్పాకలో నివాసముంటున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు ఇంటికి సోమవారం ఉదయం నాలుగు గంటలకు పోలీసులు వెళ్లి ఆయన్ని మిగతా 2లో..

యాసిడ్‌దాడి కేసులో వ్యక్తికి యావజ్జీవ శిక్ష

▶ వార్త 3లో..

స్టీల్ కార్మికులకు బోనస్ చెల్లించాలి

▶ వార్త 3లో..

ఉక్కుపై సిఎం స్పందించకపోవడం సరికాదు

▶ వార్త 2లో..



విశాఖ కలెక్టరేట్‌లో వినతులు స్వీకరిస్తున్న డిఆర్ఒ మోహన్ కుమార్

అర్జీలను సకాలంలో పరిష్కరించండి

'జగనన్నకు చెబుదాం'లో ఉన్నతాధికారుల ఆదేశం వార్త 2లో..

వైసిపికి నూకలు చెల్లాయి

- టిడిపి మాజీ మంత్రి గంటా

ప్రజాశక్తి - కలెక్టరేట్ : వైసిపికి రాష్ట్రంలో నూకలు చెల్లిపోయాయని మాజీ మంత్రి, ఉత్తర ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం సాయంత్రం టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎప్పటి నుంచో ముఖ్యమంత్రి విశాఖ మకాం గురించి ఊరిస్తున్నారన్నారు. గాలిలోనే వచ్చారు.. గాలిలోనే వెళ్లారని ఎద్దేవా చేశారు. ఒక ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు వస్తే వివిధ రాజకీయ పార్టీల వారికి, ప్రజాసంఘాల వారికి సమయం కేటాయిస్తారని, ఆ పద్ధతికి జగన్ తిలోదకాలు ఇచ్చారని అన్నారు. అనుభవమున్న రాజకీయ నాయకులు వైసిపిలో ఎందరో ఉన్నారని, వారిని చూస్తే జాలేస్తోందని అన్నారు. ఒక్కో ప్రాంతానికి ఒక్కో సామంతరాజును నియమించి ప్రతిపక్షాలపై కక్ష సాధిస్తూ ముందుకు వెళ్తున్న జగన్ పార్టీకి సమయం దగ్గరపడిందన్నారు. భీమిలి చుట్టుపక్కల ప్రాంతంలో విజయసాయిరెడ్డి ప్రభుత్వ భూమిని కాజేసారని ఆరోపించారు. ఉత్తరాంధ్రపై మిగతా 2లో..



విశాఖ నగరంలోని విద్యుత్ సౌధా ఎదుట నిరసన తెలుపుతున్న సిపిఎం, సిపిఐ నాయకులు

విద్యుత్ భారాలపై

వామపక్షాల ఆగ్రహం

విశాఖలో పలుచోట్ల నిరసనలు వార్త 4లో..

మొదటి పేజీ తరువాయి..

రియల్ కారణాలేనా ?

ముఖ్యమంత్రి వెల్లడించలేదు.

ప్రారంభం కాని భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు

భోగాపురం చుట్టుపక్కలా వైసిపి నేతలు పెద్ద ఎత్తున భూములు కొనుగోలు చేశారన్న విమర్శలు లేకపోలేదు. అయితే ఎయిర్‌పోర్టు రెండేళ్లలో పూర్తవుతుందన్న భరోసా సిఎం వైఎస్ జగన్ ఇచ్చారు. ఆ దిశగా ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన జరిగినా పనులైతే సాగడం లేదు. జాప్యం చేస్తున్న కొద్దీ 'రియల్' ధరలు పెరుగుతాయని, అందుకే 'పాలనా' రాజకీయాన్ని ప్రభుత్వం నెలనెలా పెంచుకుంటూ వస్తుందన్న విమర్శలూ లేకపోలేదు. అభివృద్ధి పనులకొస్తే బీచ్‌రోడ్డు విస్తరణ మాత్రమే జరుగుతోంది. విశాఖపట్నం మొత్తంగా రోడ్లు ఎక్కడా బాగుపడడం లేదు. మెట్రో రైలుకు కేంద్రం ఒక్కపైసా విడుదల చేయలేదు. విశాఖలో అత్యంత కీలకమైన స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ ప్రభుత్వానికి పట్టడం లేదు. పంచగ్రామాల సమస్యపై జగన్ మౌనందాల్చారు. విశాఖకు మకాం...ప్రజల దృష్టి మరలించడానికి తప్ప మరొకటి కాదన్న ప్రతిపక్షాల మాటలు నేటి పరిస్థితుల్లో నిజమే అనిపిస్తున్నాయి.

తీవ్ర నిర్బంధం

గృహ నిర్బంధం చేశారు. ఆయన అక్కడ నుంచి అనకాపల్లి సిఐటియు కార్యాలయానికి వెళితే అక్కడ నుంచి బయటకు రాకుండా నిర్బంధించారు. తాడిని తరలించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ, ఆ గ్రామస్తుడు గోవింద్ గ్రామస్తులతో కలిసి బయలుదేరుతుండగా వారిద్దరినీ అరెస్టు చేసి సబ్బవరం పోలీసు స్టేషన్‌కు తరలించారు. గనిశెట్టిని ఆదివారం రాత్రి నుంచి అరెస్టు చేయడానికి పోలీసులు ప్రయత్నించారు. ఆయన ఇంటి దగ్గరలేకపోవడంతో ఆయన వివరాలు తెలుసుకొని తాడిలో అరెస్టు చేశారు. అచ్యుతాపురంలో వినతిపత్రం ఇవ్వడానికి వెళ్తున్న సిపిఎం మండల కన్వీనర్ ఆర్.రాము, మండల నాయకులు సోమినాయుడు, రాంబిల్లి మండల కన్వీనర్ జి.దేముడునాయుడు, రామకృష్ణను అచ్యుతాపురం జంక్షన్‌లో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు అక్కడ నిరసన తెలిపారు. వీరిని అచ్యుతాపురం పోలీసు స్టేషన్‌లో ముఖ్యమంత్రి వెళ్లిపోయే వరకు వుంచారు. రాంబిల్లిలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శివాజీని గృహనిర్బంధం చేసి, తరువాత పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చారు. గతంలో ఎన్నడూ లేనంతగా ఈసారి పోలీసును మోహరించారు. మీడియాను కూడా అనుమతించలేదు. సిఐటియు విశాఖ జిల్లా కార్యదర్శి పి.మణి, సమైక్య ప్రజా, రైతు సంక్షేమ సంఘం కార్యదర్శి టివి.కృష్ణంరాజులను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.

అక్రమ అరెస్టులు దారుణం : సిపిఎం

సిఎం విశాఖ పర్యటనకు వచ్చిన సందర్భంగా పోలీసులు అక్రమ అరెస్టులకు దిగడాన్ని సిపిఎం విశాఖ, అనకాపల్లి జిల్లాల కార్యదర్శులు ఎం.జగ్గునాయుడు, కె.లోకనాథం ఖండించారు. అక్రమ గహ నిర్బంధ చర్యలను ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు. వైసిపి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి సిపిఎం నాయకులపై నిర్బంధం పెరిగిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడంపై మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఎం నాయకులంటే ఎందుకంత భయమని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో పౌరుల హక్కులకు భంగం కలిగించే విధంగా పోలీసులు వ్యవహరించిన తీరును సిపిఎం ఖండిస్తోందన్నారు. ప్రభుత్వ, పోలీసు చర్యలను సిఐటియు విశాఖ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెఎం.శ్రీనివాసరావు, ఆర్‌కెఎస్‌వి.కుమార్, ఐద్వా అనకాపల్లి జిల్లా అధ్యక్షురాలు మాణిక్యం ఖండించారు.

వైసిపికి నూకలు చెల్లాయి

సిఎం సవితి తల్లి ప్రేమ చూపిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి, టిడిపి జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, నాయకులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, ఎమ్మెల్సీలు దువ్వారపు రామారావు, వేపాడ చిరంజీవిరావు, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ, తదితరులు పాల్గొన్నారు.

ఉక్కుపై సిఎం స్పందించకపోవడం సరికాదు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖపట్నం వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై మాట్లాడి ఉంటే బాగుండేదని, ఆయన ఎటువంటి ప్రస్తావనా చేయకుండా వెళ్లడం శోచనీయమని డివైఎఫ్ఐ విశాఖ జిల్లా కార్యదర్శి కె.సంతోష్ కుమార్ అన్నారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యాన తలపెట్టిన రిలే దీక్షలు సోమవారానికి 925వ రోజుకు చేరాయి. దీక్షల్లో డివైఎఫ్ఐ కార్యకర్తలు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంపై సిఎంతో మాట్లాడేందుకు ఉక్కు కర్మాగారంలోని యూనియన్ల నాయకులు ప్రయత్నించారని, కనీసం వారికి అపాయింట్‌మెంట్ కూడా దొరకలేదని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా తమ వంతు ప్రయత్నం చేయాలని కోరారు. దీక్షల్లో పాల్గొన్న వారిలో ఎస్.శ్రావణ్, ఎస్.నితిన్, ఎస్.సూరప్పడు ఉన్నారు.

రైళ్ల పునరుద్ధరణ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడ డివిజన్‌లో భద్రతా పనుల కారణంగా రద్దు చేసిన 12805 విశాఖపట్నం - లింగంపల్లి జన్మభూమి ఎక్స్‌ప్రెస్, 17219 మచిలీపట్నం - విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్‌లను అక్టోబర్ 17 నుంచి, 12806 లింగంపల్లి - విశాఖపట్నం జన్మభూమి ఎక్స్‌ప్రెస్, 17220 విశాఖపట్నం - మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్‌లను అక్టోబర్ 18 నుంచి పునరుద్ధరించనున్నారు. ఈ విషయమై రైల్వే శాఖ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె.త్రిపాఠి సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

అర్జీలను సకాలంలో పరిష్కరించండి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జగనన్నకు చెబుదాం దరఖాస్తుల పరిష్కారం, పలు విషయాలపై అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్నకు చెబుదాంకు వచ్చే అర్జీల పరిష్కార విషయంలో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని పేర్కొన్నారు. రీ ఓపెన్ అయిన అర్జీలు, సంతృప్తి చెందని దరఖాస్తులు, ఎపి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉందన్నారు. సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 151 విజ్ఞప్తులు అందినట్టు తెలిపారు. కార్యక్రమంలో డిఎల్‌డిఒ పూర్ణిమాదేవి, జివిఎంసి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎంవిపి.కాలనీ : జివిఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 57 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి కమిషనర్ సాయికాంత్ వర్మ



జివిఎంసి ప్రధాన కార్యాలయంలో వినతులు స్వీకరిస్తున్న అధికారి

అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నగర పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన స్పందనకు 28 ఫిర్యాదులు అందాయి. ఎడిసిపి (అడ్మిన్) ఎంఆర్‌కె.రాజు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి - చింతపల్లి : మండలంలోని అంతర్ల గ్రామంలో నిరుపేదలైన వృద్ధులు, చిన్నారులు, యువతకు చేయూత వారియర్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారంఉచితంగా దుస్తులను పంపిణీ చేశారు. అంతర్ల విజ్ఞానభారతి స్కూల్ దాతల సహకారంతో చేయూత వారియర్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లైన్‌మ్యాన్ పూజారి లోవరాజు, వెంకటలక్ష్మి, దూనబోయిన లోవలక్ష్మి, గోవింద్, జె్రిపోతుల రామలక్ష్మి, రమణ దంపతుల ఆర్థిక సహకారంతో వీటిని అందజేశారు. చేయూత వారియర్స్ ఆధ్వర్యంలో ప్రతినెలా నిర్వహించే రెండురోజుల సేవా కార్యక్రమంలోభాగంగా అక్టోబర్ నెలలో మొదటి సేవా కార్యక్రమంలో భాగంగా వీటిని అందజేశారు. ఈ సందర్భంగా నిరుపేదలకు అవసరమైన సేవలను అందిస్తామని ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఈరెల్లి రాజేష్ పాల్గొన్నారు.

పేరుమార్పు

నేను, **కంబాల సత్యనారాయణ,** తండ్రి కంబాల వెంకట సుబ్బారావు డో.నెం.31-32-21/4,GF-105 వుడా అపార్ట్మెంట్స్,ఫేజ్ -3, రాజీవ్ నగర్, వడ్లపుడి, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్-530046. నా పేరు కంబాల సత్యన్నారాయణ (పాత పేరు)ను మార్చాను. కంబాల సత్యనారాయణ(కొత్త పేరు)గా అందువల్ల నా అన్ని పత్రాలు మరియు ఉత్తర ప్రత్యుత్తరాలు నా కొత్త పేరు **కంబాల సత్యనారాయణతో** కొనసాగించబడతాయి.

PUBLIC NOTICE BY COURT ORDER
IN THE HONOURABLE COURT OF THE VIIth M.M.C. (IIInd M.M.C) AT: VISAKHAPATNAM
CRML MP 1597/2022 in D.D.R.No. 2749/2022

Between :
Uggina Venkata Lakshmi ... Complainant
And:
Bandam Ganga Raju ...Accused

To, :
Bandam Ganga Raju,
S/o. Bangari, Hindu,
aged 48 years
R/o. Bandavanipalem (Village)
Pendurthi (Mandal),
Visakhapatnam (District)

NOTICE BY COURT ORDER

Whereas the complainant filed above complaint against you under 138 of N.I.Act and also filed above Crmt.M.P. 1597/2022 For Condonation of Delay and it is stands posted to **30-10-2023** for your appearance. Please take notice attend Before Honourable Court on **30-10-2023 at 10-30 AM** by personal or with pleader. If fails matter will be decided against you.

PYLA SRINIVASA RAO
GANTLA JOHN PRASAD
Advocates,
Flat No. 405, Amaravathi Plaza,
Opp.District Court,
Visakhapatnam.
Cell : 9440334471, 9966542448

మహారాజశ్రీ గజపతినగరం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA 159/2021 OS 95/2021

Between: -
గవిడి దేవి ......ప్లెయింటిఫ్
And
గవిడి ఆదిలక్ష్మి మరియు ఇతరులు ...డిఫెండెంట్స్

నోటీసు

To
D3. గవిడి సూర్యనారాయణ, S/o లేటు రాములు, R/of డోరు నెం 18-2-06, కోరమండల్ గేటు, Ex సర్వీసు మెన్ కాలనీ, గ్రేటర్ విశాఖపట్నం.

పైన పేర్కొన్న ప్లెయింటుఫ్ మీపై పర్మనెంటు ఇంజక్షన్ దావా వేసియున్నారు. సదరు దావా మీ హాజరు నిమిత్తం **తే 30-10-2023దీన** వాయిదా అయిఉన్నది. కనుక ఆ దినమున **ఉదయం గం॥ 10-30 ని॥**లకు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియజేవలయును లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(కోర్టువారి ఆర్డరు ప్రకారం)
ఇట్లు
బెల్లాన రవి, అడ్వకేట్,
విజయనగరం

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
I.A.445/2021 in O.S.142/2016

Between :
Dr. Raj Kumar Panda ...Petitioner/1st Defendant
And:
Palla Krishna Murthy & Others ...Respondents

NOTICE

To,
R-2: K. Vijay Kumar,
Home Loan Counselor,
State Bank of India,
AU Campus Branch,
Waltair, Visakhapatnam.
R-3: Sri Patimalla Ravindra Babu,
S/o. P. Subba Rao, Real Estate Business-cum-Contractor,
D.No.1-119-22/1, Plot No.194B/12,
M.V.P. Colony,
Visakhapatnam-530 017.

That, you are the Respondent Nos.2 and 3 in the above I.A.445/2021, which has been filed by the petitioner/1st defendant for setting aside the ex parte decree dated 16-09-2019 passed in the suit. The above I.A. stands posted to **01-11-2023** for your appearance. You are therefore hereby called upon to appear either in person or through a duly instructed counsel, before the Hon'ble Court on **01-11-2023** at **10:30 A.M.,** failing which the above I.A.445/2021 will be decided in your absence as ex-parte.

(By Order of the Hon'ble Court)
V.V. RAVI PRASAD,
J.V. RAMA KRISHNA,
Advocates, Visakhapatnam

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
I.A.233/2020 in O.S. 142/2016

Between :
Dr. Raj Kumar Panda ...Petitioner/1st Defendant
And:
Palla Krishna Murthy & Others ...Respondents

NOTICE

To,
R-2: K. Vijay Kumar,
Home Loan Counselor,
State Bank of India,
AU Campus Branch,
Waltair, Visakhapatnam.
R-3: Sri Patimalla Ravindra Babu,
S/o. P. Subba Rao, Real Estate Business-cum-Contractor,
D.No.1-119-22/1, Plot No.194B/12,
M.V.P. Colony, V
isakhapatnam-530 017.

That, you are the Respondent Nos.2 and 3 in the above I.A.233/2020, which has been filed by the petitioner/1st defendant for condonation of 114 days delay in filing the application to set aside the ex parte decree dated 16-09-2019 passed in the suit. The above I.A. stands posted to **01-11-2023** for your appearance. You are therefore hereby called upon to appear either in person or through a duly instructed counsel, before the Hon'ble Court on **01-11-2023** at **10:30 A.M.,** failing which the above I.A.233/2020 will be decided in your absence as ex-parte.

(By Order of the Hon'ble Court)
V.V. RAVI PRASAD,
J.V. RAMA KRISHNA,
Advocates, Visakhapatnam

IN THE HON'BLE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
I.A.292/2022 in O.S.499/2015

Between:
Chilla Venkata Rao @
Peda Venkata Rao & others ...Petitioners/Plaintiffs
And:
Chilla Appala Reddy & others ...Respondents/Defendants

NOTICE

To
Respondent No.8:
Gampala Giridhar,
S/o Venkata Rao, Hindu,
aged about 46 years,
Siri Hills Apartment,
Opp. Circuit House, Facors Layout,
near Siripuram junction,
Visakhapatnam.

Please take notice that you are the respondent No.8 in the above I.A. filed for adding LRs of the deceased D2 to D4 and the same is stands posted to **02-11-2023** for your notice and appearance. So, you are hereby informed to appear before this Hon'ble court on **02-11-2023** at **10.30 A.M.** either in person or through an advocate failing which ex-parte order passed against you and also the matter will be decided ex-parte.

(By order of the Hon'ble Court)
N. JANARDHANA RAO
Advocate, Bhemunipatnam.

అప్పీలు నోటీసు ప్రకటన
మహారాజశ్రీ చోడవరం 9వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి వారి కోర్టులో
A.S.No. 23/2014 I.A.No. 257/2022

బిట్వీన్: కేశవరపు సూర్యనారాయణమూర్తి వగైరాలు ... పిటీషనర్లు
అండ్: బయిన కామేశ్వరరావు వగైరాలు ... రెస్పాండెంట్లు

టు:
4వ రెస్పాండెంటు:
కశిరెడ్డి సత్యనారాయణ, తండ్రి దేముడు, నర్సింగరావుపేట, డో.నెం.3-3-69, అనకాపల్లి, అనకాపల్లి జిల్లా.

పై నెంబరు అప్పీలు A.S.No. 23/2014రు నందు చనిపోయిన అప్పలెంటు కేశవరపు సూర్యనారాయణమూర్తి గారు **తే:20-5-2022 దిన** చనిపోయిన మీదట తన ముఖ్య వారసులు అయిన భార్య 2వ అప్పలెంటుగాను కుమారుడు 3వ అప్పలెంట్లుగాను ముఖ్య వారసులుగా చేర్పించకోరి పైనెంబరున పిటిషను దాఖలు చేసిన మీదట సదరు పిటిషను **తే: 07-11-2023దికి పగలు 10-30 గం॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరైమనవి చేసుకో వలెను. లేనిపక్షమందు Exparte ఆర్డరు జారీ కాబడునని యిందు మూలంగా మీకు తెలియపర్చడమైనది.

శ్రీ ఉగ్గిన వెంకట్రావు
పిటిషనర్లు తరపు అడ్వకేటు
చోడవరం, అనకాపల్లి జిల్లా.
చోడవరం
తే:16-10-23

చెత్త శుద్ధి ఏదీ?

వారంలో కేవలం 4 రోజులే సేకరణ

కంపు కొడుతున్న కాల్వలు



అధ్వానంగా మురుగు కాలువ

ప్రజాశక్తి -తగరపువలస : జివిఎంసి రెండో వార్డు గ్రంథాలయం వీధిలో చెత్త సేకరణ నామమాత్రంగానే జరుగుతుందని పలువురు మహిళలు వాపోతున్నారు. సుమారు 20 కుటుంబాలు ఉన్న ఆ వీధిలో చెత్త సేకరణ ప్రహసనంగా మారింది. ప్రతి ఉదయం ఇంటి ముంగిటకు వెళ్లి చెత్త సేకరణకు ఉపయోగించే క్లాప్ వాహనం ఇరుకుగా ఉన్న రోడ్డులో వెళ్లేందుకు వీలు లేని పరిస్థితి. దీంతో ప్రత్యామ్నాయంగా చెత్త సేకరణకు పారిశుధ్య కార్మికులు ప్లాస్టిక్ తొట్టెను తీసుకు వెళ్తుంటారు. అయితే వారంలో కేవలం 4 రోజులు మాత్రమే వారు వస్తున్నట్లు మహిళలు ప్రజాశక్తికి తెలిపారు. దీంతో బుట్టలలో ఉన్న చెత్తను కొన్ని సందర్భాల్లో కుక్కలు చిందర వందర చేస్తున్నాయని చెబుతున్నారు.

అధ్వానంగా మురుగు కాల్వలు..

మురుగు కాల్వలు చెత్తా చెదారంతో నిండిపోయాయి. దీంతో సమీపంలోని కుటుంబీకులు ఒకింత ఇబ్బంది పడుతున్నారు. రోజూ కాల్వల్లో ఉన్న చెత్తను తొలగించడం లేదని స్థానిక మహిళలు చెబుతున్నారు.

విధిగా చెత్త పన్ను వసూలు

ఒక్కో ఇంటి నుంచి నెల వారీ చెత్త పన్ను రూ.60 వసూలు చేస్తున్నారు. సకాలంలో చెత్త పన్ను ఇవ్వకుంటే చెత్తను తీసుకెళ్లే పరిస్థితి లేదు. ఇలా ఉండగా చెత్త పన్ను (యూజర్ చార్జీలు) వసూలులో ఉన్నత స్థాయి అధికారులు సచివాలయ శానిటరీ సెక్రటరీలకు, చివరకు వార్డు వాలంటీర్లకు లక్ష్యాలను నిర్దేశిస్తున్నారు. దీంతో ఇళ్ల యజమానులపై అనివార్యంగా ఒత్తిడి పెంచుతున్నారు.

సిబ్బందిని పెంచరు..

పెరుగుతున్న జనాభాకు తగ్గట్టు పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచితే పారిశుధ్య సమస్యలు ఉత్పన్నం కావు. పారిశుధ్య కార్మికులపై పనిభారం ఉండదు. పారిశుధ్య సమస్య ఇదే వార్డులోనే కాదు జివిఎంసి 4 వార్డుల్లో ఎక్కడో ఓ చోట ఉన్నదే.

రోజూ చెత్తను తీసుకెళ్లాలి



బుట్టలలో వేస్తున్న చెత్తను రోజూ తీసుకెళ్లాలి. అయితే పారిశుధ్య కార్మికులు ఆ పని చేయడం లేదు. వారంలో కేవలం 4 రోజులే ఇంటి ముంగిట బుట్టల్లో వేసే చెత్తను తీసుకెళ్తున్నారు. దీంతో ఇబ్బంది పడుతున్నాం.

బి.తిరుమల, గ్రంథాలయం వీధి తగరపువలస

కాల్వలు శుభ్రపరచడం లేదు



వీధిలో కాల్వలు శుభ్ర పరచడం లేదు. దీంతో దోమలు పెరిగిపోతున్నాయి. రాత్రి వేళ దోమలు కుడుతుండడంతో కంటి మీద కునుకు లేకుండా ఉంది. తినే అన్నం ఒంటబట్టడం లేదు. రోజూ కాల్వలు శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలి.

ఎస్.అప్పలకొండ గ్రంథాలయంవీధి, తగరపువలస

యాసిడ్‌దాడి కేసులో వ్యక్తికి యావజ్జీవ శిక్ష

ప్రజాశక్తి-లీగల్ విలేకరి : పడుకున్న మహిళపై యాసిడ్ పోసి ఆమె మృతికి కారణమైన వ్యక్తికి యావజ్జీవ శిక్ష విధిస్తూ 12వ అదనపు జిల్లా న్యాయమూర్తి పప్పల గోవర్ధన్ సోమవారం తీర్పు చెప్పారు. జీవిత ఖైదు శిక్షతోపాటు రూ.2000 జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో రెండు నెలలు సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు. ఎపిపి వి.దేవానంద్ కథనం ప్రకారం... అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం పాత మాలపల్లి గ్రామానికి చెందిన తారపల్లి అర్జున్ కోరిక తీర్చమని బంగ లక్ష్మిని తరచూ వేధించేవాడు. ఆమె తిరస్కరిస్తుండటంతో కక్ష పెంచుకున్నాడు. 2014 జులై 3వ తేదీన వేకువ జామున 4 గంటల ప్రాంతంలో ఆమె ఇంట్లోకి చొరబడి నిద్రిస్తున్న ఆమెపై యాసిడ్ పోసి పరారయ్యాడు. ఆమె కేకలు విని చుట్టుపక్క వారు, బంధువులు అక్కడికి చేరుకున్నారు. ఆమెను వెంటనే నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి, అక్కడి నుంచి కెజిహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మరుచటి రోజే ఆమె మృతి చెందింది. అప్పటి గొలుగొండ సిఐ ఎ.దాశరథి, ఎస్ఐ ఎన్.జోగారావు కేసు దర్యాప్తు చేసి నేరాభియోగపత్రం కోర్టులో దాఖలు చేశారు. న్యాయమూర్తి విచారించి పై విధంగా తీర్పు చెప్పారు.

నేడు క్యాంపస్ డ్రైవ్

ప్రజాశక్తి -మాధవధార : మేజిక్ బస్ ఫౌండేషన్ ఆధ్వర్యాన మాధవధారలోని శ్రీపాద డిగ్రీ కళాశాలలో మంగళవారం క్యాంపస్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ బి.రాజేష్ తెలిపారు. సీల్ హెచ్ఆర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఐ స్మార్ట్ సొల్యూషన్స్, మిత్సుబిషి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఆస్ట్రో టెక్ స్టీల్స్ ప్రైవేట్ లిమిటెడ్, అపోలో ఫార్మసీ, పేటీమ్, రేస్ సర్వే ఏజెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయని తెలిపారు. ఈ అవకాశాన్ని డిగ్రీ, ఇంజినీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులు వినియోగించు కోవాలని కోరారు.

స్టీల్ కార్మికులకు బోనస్ చెల్లించాలి



ధర్నా చేస్తున్న స్టీల్ సిఐటియు కార్మికులు

ప్రజాశక్తి-ఉక్కునగరం : దసరాలోగా స్టీల్ కార్మికులకు బోనస్ చెల్లించాలని స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు స్టీల్ ప్రధాన పరిపాలన భవనం వద్ద స్టీల్ సిఐటియు మిత్రపక్షాల ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం స్టీల్ సిఎమ్‌డి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి జె.అయోధ్యరామ్ మాట్లాడుతూ, గత సంవత్సరం కంటే అదనంగా బోనస్/ఎక్స్ గ్రేషియా చెల్లింపుతో పాటు విశాఖ స్టీల్‌ప్లాంట్ కార్మికులకు గత సంవత్సరం బకాయి పడ్డ రూ.9500 కూడా కలిపి చెల్లించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. యాజమాన్యం రూపొందించిన ఫార్ములాను పక్కనపెట్టి బోనస్ చెల్లింపుపై తగిన నిర్ణయం తీసుకోవాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళనకు కార్మికులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

యూనియన్ ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి మాట్లాడుతూ, స్టీల్ యాజమాన్యం బోనస్‌పై రూపొందించిన దుర్మార్గమైన ఫార్ములాకు వ్యతిరేకంగా దుర్గాపూర్ స్టీల్‌ప్లాంట్‌లో కార్మిక సంఘాలను ఐక్యపరిచి ఉద్యమిస్తున్నారని, దేశంలోని అనేక ప్లాంట్‌లలో దీనికి వ్యతిరేకంగా నిరసనలు తెలియజేస్తున్నారని వివరించారు. దుర్గాపూర్‌లో నిరసన తెలుపుతున్న కార్మిక నాయకులను యాజమాన్యం సస్పెండ్ చేయడం క్షమించరానిదన్నారు. ఇదే దుర్గాపూర్‌లో 12 మంది ప్రాణాలర్పిస్తేనే ఎన్‌జెసిఎస్ ఆవిర్భవించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇటువంటి బెదిరింపులకు యాజమాన్యం దిగితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి.దాస్, మిత్రపక్షాల నాయకులు డివి.రమణారెడ్డి, డి.సురేష్‌బాబు, సిహెచ్ సన్యాసిరావు మాట్లాడుతూ, కార్మికులకు హక్కుగా ఉన్న బోనస్‌పై యాజమాన్య అనుసరిస్తున్న వైఖరిని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు నాయకులు పి.శ్రీనివాసరాజు, యు.వెంకటేశ్వర్లు, మరిడయ్య, లోకేష్, డిఎస్ఆర్‌సి.మూర్తి, శ్రీనివాస్‌రెడ్డి, వి.ప్రసాద్, రాజా, పవన్‌కుమార్, మున్నయ్య, శశిరెడ్డి, కెఆర్‌కె.రాజు, మిత్రపక్షాల నాయకులు శంకరరావు, శ్రీనివాస్, వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు, కార్మికులు పాల్గొన్నారు.

స్పందనకు 3 అర్జీలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి ఒకటో జోన్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సమస్యలపై 3 అర్జీలు సూపరింటెండెంట్ శ్రీనివాసరావుకు అందాయి. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి ఒకటి, ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి రెండు అర్జీలను అందజేశారు. వీటిని తదుపరి చర్యల నిమిత్తం ఆయా విభాగాల అధికారులకు పంపించినట్లు సూపరింటెండెంట్ తెలిపారు.

నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి -తగరపువలస : జివిఎంసి ఒకటో వార్డు పరిధి బంగ్లామెట్ట రాములమ్మ సినిమా థియేటర్ సమీపంలో దుర్గాదేవి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానికులు గరే సదానంద ఆధ్వర్యాన దేవీ నవరాత్రులు జరుగుతున్నాయి. గరే చంద్రమౌళి, సత్యవతి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భోగాపురపు గోవింద్, దల్లి వెంకటరమణ, సిహెచ్.వినోద్‌కుమార్, వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

టెక్నాలజీతో తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి -పిఎం.పాలెం : సమాజంలో టెక్నాలజీలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని, వాటికనుగుణంగా అధ్యాపకులు తమను తాము తీర్చిదిద్దుకొని విద్యార్థులను కూడా తీర్చిదిద్దాలని యుజిసి పూర్వ చైర్మన్ ఆచార్య వేద ప్రకాష్ సూచించారు. గాయత్రి విద్యా పరిషత్ ఇంజినీరింగ్ అటానమస్ కళాశాలలో అధ్యాపకులతో ప్రైవేటు యూనివర్సిటీలు తీసుకోవాల్సిన చర్యలు, వాటి ఫలితాలపై సోమవారం ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యూనివర్సిటీలు ప్రయివేటు కంపెనీల సహాయంతో రీసెర్చ్ సెంటర్లను ఏర్పాటుచేసి ఉపాధి అవకాశాలకు అనుగుణంగా విద్యార్థులకు శిక్షణ అందించాల్సిన అవసరం ఉంటుందన్నారు. వివిధ యూనివర్సిటీలు భాగస్వామ్యంగా ఏర్పడి విద్యార్థులకు పలు రంగాల్లో శిక్షణ అందించి వారికి మల్టిపుల్ డిగ్రీలను అందించేలా సంస్కరణలు రావాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యా పరిషత్ అధ్యక్షుడు పిఎస్.రావు, కార్యదర్శి ఆచార్య సోమరాజు, ప్రసాద్, ప్రిన్సిపల్ ఏబీక్ రావు, పులుగుర్త వెంకట్రావు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న నల్లపూసలు అందజేత

ప్రజాశక్తి-సింహాచలం: సింహాద్రి అప్పన్న ఆలయంలో పోగొట్టుకున్న నల్లపూసల దండను తిరిగి బాధితులకు ఆలయ అధికారులు అప్పగించారు. ఆలయ అధికారుల కథనం ప్రకారం... పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన యామిని పూర్ణనాగేశ్వరి తమ కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం అప్పన్న దర్శనానికి వచ్చారు. దర్శనం అనంతరం బయటకు వచ్చేటప్పుడు మెడలో ఉన్న నల్లపూసలు కనిపించలేదు. దీంతో ఆందోళన చెందిన ఆమె విషయాన్ని దేవస్థానం అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు వెంటనే స్పందించి వెతికారు. దొరికిన వస్తువు బరువును తూకం వేయించి బిఎస్ఎఫ్ కానిస్టేబుళ్ల నాయుడు, ఐటంశెట్టి సత్తిబాబు, దేవస్థానం పర్యవేక్షకులు బరువు శ్రీనివాసరావు సమక్షంలో వస్తువు పోగొట్టుకున్న మహిళకు అందజేశారు.

సింహగిరిపై రాత్రి అన్నదానం పునఃప్రారంభం

ప్రజాశక్తి-సింహాచలం: సింహగిరిపై కరోనాతో ఆగిపోయిన రాత్రిపూట అన్నదానం కార్యక్రమాన్ని సోమవారం ఇఒ సింగాల శ్రీనివాసమూర్తి ప్రారంభించారు. గతంలో రాత్రివేళ వచ్చే భక్తులకు సుమారు 200 మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగేది. కోవిడ్ నేపథ్యంలో ఈ వితరణ ఆగిపోయింది. స్థానిక విలేకరులు, భక్తులు ఈ విషయాన్ని ఇఒ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఇఒ స్పందించి సోమవారం నుంచి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

'లెబెన్‌షిల్ఫే' విద్యార్థులకు సహాయం

ప్రజాశక్తి-మధురవాడ : ఎంవిపి కాలనీలోని లెబెన్‌షిల్ఫే పాఠశాల విద్యార్థులకు గీతం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ షంషుద్దీన్ షేక్ ఆధ్వర్యాన స్కూల్ ఆఫ్ బిజినెస్‌కు చెందిన వాలంటీర్లు ఉచితంగా దుప్పట్లు, చాపలు, చెప్పులు పంపిణీ చేశారు. గీతం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సోమవారం పాఠశాల బాలలకు వివిధ పోటీలను, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. బుద్ధిమాంద్యం గల చిన్నారుల్లో ఉత్సాహం నింపేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు పేర్కొన్నారు.

షూటింగ్ బాల్ టీమ్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి- ఆనందపురం : పీలేరులో ఈ నెల 18, 19 తేదీలలో జరుగనున్న రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు విశాఖ జిల్లా నుంచి పాల్గొంటున్న క్రీడాకారులను జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. షూటింగ్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఇల్లాపు వెంకట్ జగన్ మాట్లాడుతూ, పీలేరులో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆటపై దృష్టి కేంద్రీకరించి విజయంతో తిరిగి రావాలని క్రీడాకారులకు సూచించారు. మైదానంలో క్రీడా స్ఫూర్తి చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ముద్దాడ కిశోర్‌కుమార్, కో-ఆర్డినేటర్ బానూజీరావు, కోశాధికారి కాశీ విశ్వనాథ్, బత్తుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

స్వరూపానందేంద్రను కలిసిన సంస్కృత పండితులు

ప్రజాశక్తి-పెందుర్తి : పదో తరగతిలో సంస్కృత భాషను ప్రత్యేక బోధనాంశంగా గుర్తించేలా కృషి చేయాలని శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములను సంస్కృతం పండితులు కోరారు. సంస్కృత భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యాన పండితులు సోమవారం శారదాపీఠానికి వెళ్లి పీఠాధిపతులను కలిశారు. పీఠాధిపతుల చొరవతో ఎస్ఎస్‌సి పరీక్షల్లో వంద మార్కులకు ప్రశ్నపత్రాన్ని రూపొందిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ జిఒను ఏడాది కాలానికే పరిమితం చేసారని, ప్రతిఏటా ఇదేవిధంగా పరీక్షలు జరిపేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. సంస్కృత భాషకు ప్రాధాన్యత కొరవడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో ఎస్ఎస్‌సి స్థాయిలోనే ప్రత్యేక బోధనాంశంగా గుర్తిస్తే కొంత మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈమేరకు ప్రభుత్వంతో చర్చించాలని కోరారు. దీనిపై స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములు సానుకూలంగా స్పందించారు.

నేడు బోనిలో మెగా పశువైద్య శిబిరం

ప్రజాశక్తి -తగరపువలస : ఆనందపురం మండలం బోని గ్రామంలో మంగళవారం మెగా పశు వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు భీమిలి మండలం దాకమర్రి పశువైద్యాధికారి డాక్టర్ జి.కాంతికిరణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భీమిలి మండలంలోని దాకమర్రితో పాటు అన్ని గ్రామాల పాడి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించు కో వాలని కోరారు. మందగుడి, గర్భకోశ సంబంధిత వ్యాధులు ఉన్న ఆవు, గేదె, గొర్రె, మేకలను శిబిరం వద్దకు తీసుకెళ్లి వైద్యం చేయించుకోవాలని సూచించారు. వైద్య శిబిరం ఉదయం 7.30 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు.



మోకాళ్లపై నిరసన తెలుపుతున్న పారిశుధ్య కార్మికులు

హెల్త్ అలవెన్స్ బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి -ములగాడ : పారిశుధ్య కార్మికులకు ఏడు నెలల హెల్త్ అలవెన్స్ బకాయిలు వెంటనే చెల్లించాలని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన సోమవారం శ్రీహరిపురం కోరమండల్ వద్ద మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం గౌరవాధ్యక్షులు, సిఐటియు మల్కాపురంజోన్ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణమూర్తి మాట్లాడుతూ, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా జివిఎంసి అధికారులు తాత్సారం చేస్తున్నారని విమర్శించారు. 15రోజుల్లో హెల్త్ అలవెన్స్, పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తామని గత నెలలో జివిఎంసి అధికారులు హామీ ఇచ్చి విస్మరించారన్నారు. సమ్మెలో ఇచ్చిన హామీలు దసరాలోపు అమలుచేయకపోతే సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డి.రాము బి.రాంబాబు, రైల్‌బాబు, వెంకటేష్, లోకేష్, బంగార్రాజు, కుమార్, లక్ష్మి, పాప, లలిత, శ్యామల, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన బాస్కెట్‌బాల్ పోటీలు

ప్రజాశక్తి-సీతమ్మధార : అఖిల భారతీయ విద్యా భారతి శిక్షా సంస్థాన్ ఆధ్వర్యాన విశాఖ బివికె విద్యాసంస్థలు ఆతిథ్యమిచ్చిన 34వ జాతీయ బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు విజయవంతంగా ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు. ద్వారకానగర్‌లోని శ్రీకృష్ణ విద్యామందిర్‌లో ముగింపు వేడుకలు సోమవారం నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలిచ్చారు. బాస్కెట్ బాల్ పోటీల్లో విజేతలకు బహుమతులు, జ్ఞాపికలను అతిథులు అందజేశారు. ఈ సందర్భంగా బివికె విద్యాసంస్థల చైర్మన్ పిఎస్ అవధాని మాట్లాడుతూ, అండర్ 14 బాలికల విభాగంలో దక్షిణ మధ్య క్షేత్ర జట్టు విజేతగా, ఉత్తర క్షేత్ర జట్టు రెండో స్థానంలో, రాజస్థాన్ క్షేత్ర మూడవ స్థానంలో నిలిచాయని తెలిపారు. బాలుర విభాగంలో రాజస్థాన్ క్షేత్ర జట్టు ప్రథమ స్థానంలో, వెస్ట్ యూపీ రెండవస్థానంలో, పశ్చిమ క్షేత్ర మూడవ స్థానంలో నిలిచాయని పేర్కొన్నారు. అండర్ 17 బాలికల విభాగంలో ఉత్తర క్షేత్ర ప్రథమ స్థానంలో, రాజస్థాన్ క్షేత్ర రెండో స్థానంలో, వెస్ట్ యూపీ జట్టు మూడవస్థానంలో నిలిచాయని తెలిపారు. బాలుర విభాగంలో రాజస్థాన్ క్షేత్ర జట్టు ప్రథమ స్థానంలో, వెస్ట్ యుపి జట్టు రెండో స్థానంలో, మధ్య క్షేత్ర మూడో స్థానంలో నిలిచాయని పేర్కొన్నారు. అండర్ 19 బాలికల విభాగంలో దక్షిణ మధ్య క్షేత్ర జట్టు ప్రథమ స్థానంలో, ఈస్ట్ యూపీ, వెస్ట్ యూపీ జట్టు రెండు మూడు స్థానాల్లో నిలిచాయని, బాలుర విభాగంలో దక్షిణ మధ్య క్షేత్ర జట్టు ప్రథమ స్థానంలో, వెస్ట్ యూపీ రెండో స్థానంలో, ఉత్తర క్షేత్ర మూడో స్థానంలో నిలిచినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బివికె విద్యాసంస్థల కార్యదర్శి ఎవి.రెడ్డినాయుడు, ఎఒ కందన్, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

400 మందికి ఉచిత వైద్య సేవలు

ప్రజాశక్తి-పెందుర్తి : ఇండో హ్యూమన్ రైట్స్ కేర్ ఆధ్వర్యాన జివిఎంసి 94వ వార్డు పరిధి వేపగుంటలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించి 400 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా లా అండ్ ఆర్డర్ సిఐ శ్రీనివాస్, ట్రాఫిక్ సిఐ అశోక్‌కుమార్ మాట్లాడుతూ, వాతావరణ మార్పుల వల్ల విష జ్వరాలు వస్తున్నాయని, ఇటువంటి వైద్య శిబిరాల్లో వైద్య నిపుణుల సలహా తీసుకొని మందులు వాడాలని సూచించారు. వైద్యాన్ని స్వచ్ఛంద సంస్థలు ఉచితంగా అందించడాన్ని కొనియాడారు. సంస్థ నేషనల్ చైర్మన్ రాజన్ ప్రసాదరావు మాట్లాడుతూ, కరోనా సమయంలో గిరిజన ప్రాంతాల్లో ఎన్నో సేవలు అందించామని చెప్పారు. పేదలకు సేవలందించడమే సంస్థ లక్ష్యమని పేర్కొన్నారు. అందరికీ మందులు పంపిణీ చేశారు. అనంతరం సిఐలను సన్మానించారు. వృద్ధులకు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు జె.చందు, జయశ్రీ, అమ్మాజీరావు, సంస్థ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ దోల శంకర్రావు, జాయింట్ సెక్రటరీ రిషిత, ఉమెన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉమాదేవి, అడ్వైజర్ రవికుమార్, బానోజీరావు, కిశోర్‌కుమార్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

వంటసామగ్రి వితరణ

ప్రజాశక్తి-సింహాచలం : సింహాద్రి అప్పన్న ఆలయంలో జరిగే నిత్య అన్న ప్రసాద కార్యక్రమానికి రూ.లక్ష విలువ చేసే వంట పాత్రలను భక్తుడు జగదీష్ వితరణగా అందించారు. ఈ పాత్రలను ఇఒ సింగాల శ్రీనివాసమూర్తికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు చందు యాదవ్, సూపరింటెండెంట్ పాలూరి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ భారాలపై వామపక్షాల ఆగ్రహం

విశాఖలో పలుచోట్ల నిరసనలు

ప్రజాశక్తి - యంత్రాంగం

కలెక్టరేట్, సీతమ్మధార : వైసిపి ప్రభుత్వం ప్రజలు, రైతులపై వేసిన విద్యుత్ భారాలను రద్దు చేయకుంటే వారి ఆగ్రహానికి గురికాక తప్పదని సిపిఎం, సిపిఐ నాయకులు హెచ్చరించారు. సోమవారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో గ్రీన్‌పార్కు వద్ద ఉన్న ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు మాట్లాడుతూ కేంద్ర బిజెపి తెచ్చిన విద్యుత్ సంస్కరణలు - 2022 చట్టాన్ని రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం వేగవంతంగా అమలు చేసి ప్రజలపైనా, రైతులపైనా మోయలేని భారాలు మోపుతోందని మండిపడ్డారు. వర్షాకాలం వచ్చినా విద్యుత్ బిల్లులు భారీగా వస్తున్నాయని, ప్రతి నెలా ఛార్జీలు పెరిగిపోతున్నాయని తెలిపారు. అదానీకి విద్యుత్ కంపెనీలను కట్టబెట్టి దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని, 200 యూనిట్లు వరకు అందరికీ ఉచిత విద్యుత్ ఇస్తామని జగన్మోహన్‌రెడ్డి చెప్పారని, ఆ తర్వాత మోడీకి తొత్తుగా మారిపోయారని విమర్శించారు. విద్యుత్ మీటర్లకు ఆధార్ లింక్ పెట్టి అదనపు డిపాజిట్లుకు పూనుకోవడంపై ఆవేదన వ్యక్తంచేశారు. ప్రతినెలా విద్యుత్ ఛార్జీలు పెంచే విధానాన్ని ప్రవేశపెట్టారని, రైతుల ఉచిత విద్యుత్తుకు ఎసరు పెడుతున్నారని, ఎస్సీ, ఎస్టీ వృత్తిదారులకు ఇస్తున్న రాయితీలకు కోత పెడుతున్నారని అన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించి రానున్న కాలంలో సబ్సిడీ ఎత్తివేయాలని ఆలోచిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో రెండు కోట్ల విద్యుత్ వినియోగదారులకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టడానికి టెండర్లు పిలిచారని, అదానీ తదితర కార్పొరేట్లకు ఈ కాంట్రాక్టును కట్టబెట్టారని తెలిపారు. విద్యుత్ భారాలను పెంచుకుంటూపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికీ పడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ నాయకులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, క్షేత్రపాల్, ఎ.విమల, కె.కుమారి, ఎం.సుబ్బారావు, పి.చంద్రశేఖర్, ఎస్‌కె.రెహమాన్, వి.నరేంద్రకుమార్, వై.రాజు, జి.రాంబాబు, పి.శంకరరావు, ఎమ్‌డి.బేగం, పి.వెంకటరావు, ఎం.మన్మధరావు, దేముడమ్మ పాల్గొన్నారు.



సిపిఎం మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యాన....

ములగాడ : మల్కాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సిపిఎం మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యాన నిరసన తెలిపారు. సిపిఎం మల్కాపురం జోన్ నాయకులు కె.పెంటారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జోన్ కార్యదర్శి పి.పైడిరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జోన్ నాయకులు సత్యారావు, ఎల్.కృష్ణ, పివి.భాస్కరరావు, కృష్ణారావు, నరేష్, అర్జునరావు, వై.గంగాధర్, పైడిరాజు, ప్రేమ్‌రాజు, నీలయ్య, ఎం.శ్రీను తదితరులు పాల్గొన్నారు.



కంచరపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యాన....

గాజువాక : సిపిఎం గాజువాక జోన్ కమిటీ ఆధ్వర్యాన చినగంట్యాడ సబ్ స్టేషన్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం ఎఇకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎన్.రాజేంద్రప్రసాద్, వై.లక్ష్మణరావు, దాసరి అప్పారావు, గొలగాని అప్పారావు, పివివి.రమణారావు, కె.కిరీటం, కె.సంతోషం, పెదగంట్యాడ సిపిఎం నాయకులు బైరెడ్డి గురప్పు, కెపి.కుమార్ పాల్గొన్నారు.

మాధవధార : సిపిఎం, సిపిఐ ఆధ్వర్యాన కంచరపాలెం మెట్టు వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కంచరపాలెం జోన్ కార్యదర్శి బొట్టా ఈశ్వరమ్మ, బి.పద్మ, ఒ అప్పారావు, ఎస్.సోమేశ్వరరావు, పి.వెంకటరావు, పి.రామారావు, శారద, శ్రీనివాసరావు, కూన వెంకట్రావు, వాసుపల్లి నల్లయ్య, సిపిఐ నాయకులు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



గాజువాక జోన్ కమిటీ ఆధ్వర్యాన....

మూడు జోన్లకు ఒకే సర్వేయర్

సేవలందక ప్రజల ఇబ్బందులు
పేరుకుపోతున్న పెండింగ్ ఫైళ్లు

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి గాజువాక జోనల్ కార్యాలయానికి కార్పొరేషన్ స్థాయి పరిధి ఉంది. గతంలో 16 వార్డులతో ఉన్న జోనల్ కార్యాలయం ప్రస్తుతం 20 వార్డులకు విస్తరించింది. నివాస ప్రాంతాలు, జనాభా కూడా పెరిగింది. ఈ స్థాయిలో ఉన్న కార్యాలయానికి పర్మినెంటు సర్వేయర్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గాజువాక, అనకాపల్లి, వేపగుంట ఈ మూడు జోన్లకు ఒకే ఒక సర్వేయర్ ఉన్నారు. వారానికి ఒకసారి ఆయన గాజువాక వస్తారు. వచ్చిన తర్వాత సమావేశం ఉందని చెప్పి వెళ్లిపోతుంటారు. మూడు నెలలుగా ఇదే తంతు సాగుతోంది. గాజువాక జోన్ ప్రజలకు సేవలు అందక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జివిఎంసి పరిధిలో ఉన్న ఖాళీ స్థలాలకు పన్ను వేసేటప్పుడు సర్వే రిపోర్టు ఉండాలి. అది లేకుంటే ఇంటి పన్ను వెయ్యరు. ఇంటి పని లేనిదే ప్లాన్ అప్రూవల్ అవ్వదు. ప్లాన్ అప్రూవల్ లేనిదే హౌసింగ్ లోన్ రాదు. ఈ విధంగా ఒకదానికొకటి లింక్ అయి పనులు ఉంటాయి. స్టీల్‌ప్లాంట్ ఉద్యోగస్తులు, అన్ని తరగతుల ప్రజలు సర్వే రిపోర్టు కోసం రోజూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. కాలయాపన జరుగుతుందే తప్ప పని నెరవేరడం లేదు. ఎల్ఆర్ఎస్ కోసం గత మూడు నెలలుగా వివిధ సచివాలయాల వద్ద వందల సంఖ్యలో ఫైళ్లు పేరుకు పోయాయని బాధితులు వాపోతున్నారు. ఆదాయంలో గాజువాక నెంబర్ వన్‌గా ఉన్నప్పటికీ ఆ స్థాయిలో అధికారులు నియమించకపోవడంతో ఆ ఆదాయం కుంటుపడుతుంది. దీనివల్ల భవన నిర్మాణ రంగం కూడా ముందుకు సాగక నత్త నడకన ఉంది. చాలామంది స్టీల్‌ప్లాంట్ ఉద్యోగస్తులు ఉద్యోగ విరమణ చేసి సొంతిల్లు కట్టుకుందామని చూస్తున్నారు. వీరంతా సర్వేయర్ కోసం ఎదురుచూస్తున్నారు. మరి కొంతమంది ఉద్యోగస్తులు బ్యాంకు లోన్ పెట్టి ఇంటి నిర్మాణం కోసం చూస్తున్నారు. ఎవరి పనీ కావడంలేదు. జివిఎంసి ఉన్నతాధికారులు స్పందించి గాజువాక జోనల్ కార్యాలయంలో పర్మినెంట్ సర్వేయర్‌ను నియమించాలని స్థానికులు కోరుతున్నారు.

ట్రాఫిక్ స్టిక్కర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి-గాజువాక : పోలీసు అమరవీరుల దినోత్సవం నేపథ్యంలో ట్రాఫిక్ నియమాలను తెలియజేసేలా రూపొందించిన స్టిక్కర్లను పెదగంట్యాడ ట్రాఫిక్ ఎస్ఐ పెద్దాడ రాజు ఆధ్వర్యాన 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వంశీరెడ్డి మాట్లాడుతూ, వాహనాలను నడిపేటప్పుడు ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దన్నారు. ట్రాఫిక్ నియమాలను అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సిఎంకు కెకె.రాజు స్వాగతం

ప్రజాశక్తి-సీతమ్మధార : ఇన్ఫోసిస్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవానికి విశాఖపట్నం విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న కెకె.రాజు

గడప గడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి - ఆరిలోవ, సీతమ్మధార : జివిఎంసి 13వ వార్డు పరిధి రామకృష్ణాపురంలో కార్పొరేటర్ కెల్ల సునీత ఆధ్వర్యాన సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేటర్ సునీతతో కలిసి వైసిపి తూర్పు సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. స్థానిక సమస్యలనడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కెల్ల సత్యనారాయణ, శిరీష, బాబూరావు, గోవిందు, వెంకటరెడ్డి, బేత దుర్గారావు, వెంకట రెడ్డి పాల్గొన్నారు.

సీతమ్మధార : జివిఎంసి 26వ వార్డు పరిధి సరోజా హాస్పిటల్ ప్రాంతంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉత్తరం వైసిపి సమన్వయకర్త కెకె.రాజు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజా సమస్యలడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పీలా వెంకటలక్ష్మి, కిరణ్‌కుమార్, జోనల్ కమిషనర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలన్నీ గాలికి...

- ముఖ్యమంత్రి పర్యటనపై పరవాడ వాసుల పెదవి విరుపు
- హెలీకాప్టర్‌లోనే వచ్చి, వెళ్లిపోతే ఏం లాభమని ఆవేదన


నేతలకు అభివాదం చేస్తున్న సిఎం జగన్

ప్రజాశక్తి- పరవాడ: అనకాపల్లి జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి స్థానిక సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని జిల్లా వాసులు ఎంతో ఆశగా ఎదురుచూడగా, జగన్మోహనరెడ్డి మాత్రం గాల్లోనే వచ్చి, సమస్యలను గాలికొదిలేశారనే విమర్శలు వినిపిస్తు న్నాయి. సోమవారం పరవాడ ఫార్మాసిటీలోని యుజియా కంపెనీని ప్రారంభించడానికి వచ్చిన ముఖ్యమంత్రి, అచ్యుతాపురం ఎస్ఇజడ్ లారెన్స్ కంపెనీకి హెలీకాప్టర్‌లోనే వచ్చి, అక్కడి నుంచి అలాగే వెళ్లిపోతే, ప్రజల కష్టాలు ఎలా తెలుస్తాయని అంటున్నారు

పరవాడ నుండి అచ్యుతాపురం వరకు15 కిలోమీటర్ల దూరం.రోడ్డు మార్గంలో వెళ్లాలంటే గాతలు, గోతులు, ధూళి, దుమ్ముతో పూర్తిగా నిండిపోయి, ఐదేళ్ళగా ప్రజలు ,వాహనదారులు పడుతున్న కష్టాలను పట్టించుకునే దిక్కు లేదని అంటున్నారు. అధిక లోడుతో బొగ్గు లారీలు అనునిత్యం లెక్కలేనన్ని రాకపోకలు సాగిస్తుండడంతో ఈ ప్రాంతమంతా మసిపట్టిపోయిందని ఆవేదన చెందుతున్నారు దీనిపై అనేకసార్లు ధర్నాలు, ఆందోళనలు చేసినా స్థానిక నేతలుగాని, జిల్లా మంత్రులు, ఇతర అధికారులు పట్టించుకునే దిక్కులేదని, పోనీ ముఖ్యమంత్రి ఈ మార్గంలో లారస్ కంపెనీకి వెళితే, ఇక్కడ కష్టాలు స్వయంగా చూసి, దాన్ని బాగుచేసే అవకాశం ఉందని ఎంతగానో ఆశించినా, నిరాశే మిగిలింది.

అలాగే ఫార్మా వ్యర్థాలతో స్థానికంగా ఉన్న చెరువులు, కాలువలు, గెడ్డలు, పంటపొలాలు అన్నీ కలుషితమై ప్రజలు, పంటలు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉంది. ఈ సమస్యపైనా ముఖ్యమంత్రికి ప్రత్యక్షంగా విన్నవిద్దామని పరవాడ ప్రజలు ఎంతగానో ఎదురుచూశారు. అయితే సిఎం పర్యటన నేపథ్యంలో ఫార్మాసిటీలో అడుగు అడుగునా. పోలీసులు మోహరించి, భద్రత పేరుతో రోడ్లన్నీ బ్లాక్ చేశారు. స్థానిక ప్రజలతోపాటు ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాను, ఇతర నేతలను ఎవరినీ పోలీసులు అనుమతించలేదు. ఒక్క సాక్షి విలేకరులకు మాత్రం మినహాయింపునిచ్చారు. దీనిపై పోలీసులను వాకబు చేయగా, ముఖ్యమంత్రి ప్రయివేటు కార్యక్రమానికి వచ్చినందున ఎవరికీ అనుమతి లేదని చెబుతున్నారు. ఇక ముఖ్యమంత్రిని కలిసే వీలులేకుండా విపక్షాలు, వామపక్ష నేతలు, ప్రజాసంఘాల నాయకులను బయటకు రాకుండా ముందస్తు గృహ నిర్బంధం చేసేశారు. తెగించి బయటకు వచ్చిన వారిని ముందస్తుగా అరెస్టులతో స్థానిక సమస్యలేవీ ముఖ్యమంత్రికి తెలియజేసే, తెలుసుకునే వీలు లేకుండా చేసేశారని అంటున్నారు. త్వరలో పరిపాలనా రాజధానిగా విశాఖపట్నంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉంటే, ఆయన బయట కాలిడితే, అందరినీ ఇళ్లల్లో అరెస్టులు చేసి ఉంచుతారేమోనని పలువురు చర్చించుకుంటున్నారు.

తలసేమియా బాధితులకు అండ


ముఖ్యమంత్రికి సమస్యను విన్నవిస్తున్న బాధితుల తల్లి

పరవాడ: మండలంలోని ఫార్మా సిటీలో ప్రారంభోత్సవానికి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి, తిరుగు ప్రయాణంలో హెలిప్యాడ్ వద్ద అనారోగ్యంతో బాధపడుతున్న పలువురి సమస్యలను విని, వారికి ఆర్థిక భరోసానిచ్చారు కశింకోట మండలం, విసన్నపేట గ్రామ పంచాయతీకి చెందిన ఎస్.లోకేష్, గుణసాగర్ ఇద్దరు పిల్లలు తలసేమియాతో బాధపడుతూ,రెండు వారాలకోసారి హైదరాబాద్ లేదా విశాఖపట్నంలో రక్తమార్పిడి చేసుకుంటున్న దుస్థితిపై బాధితులు ముఖ్యమంత్రికి విన్నవించగా, వారి సమస్యను ఓపికగా ఉన్న జగన్, వారితో కాసేపు మాట్లాడి, మనోధైర్యం నింపే ప్రయత్నం చేశారు. తానున్నానంటూ భరోసానిచ్చారు. బాధితుల వైద్యానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని హామీనిచ్చారు. ప్రస్తుత ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున అందించాలని కలెక్టర్ రవి పట్టన్‌శెట్టిని ఆదేశించగా, ఆయన వెంటనే ఆర్థికసాయం చెక్కులను అందజేశారు. ఆర్థిక సహాయం అందుకున్న బాధితుల తల్లి, కుటుంబసభ్యులు ముఖ్యమంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

యోగా పోటీల్లో 'శ్రీకృష్ణ' విద్యార్థుల ప్రతిభ


రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొందిన విజేతలు

ప్రజాశక్తి- అనకాపల్లి : పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జిల్లా యోగా అసోసియేషన్, అల్లూరి సీతారామరాజు సేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 14, 15 తేదీల్లో జరిగిన 36వ రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో తుమ్మపాల శ్రీకృష్ణ యోగా సెంటర్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.52-60 ఏళ్ల విభాగంలో బుదిరెడ్డి నరసింగరావు ద్వితీయస్థానం, ముదిరెడ్డి నాగమణి ఆరో స్థానం, మార్తూరు లక్ష్మి తొమ్మిదవ స్థానం, 8-14 ఏళ్ల విభాగంలో ఏడో స్థానంలో నిలిచారు. రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిన బుదిరెడ్డి నరసింగరావు డిసెంబర్‌లో కలకత్తాలో జరిగే జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. విజేతలను తుమ్మపాలమాజీ సర్పంచ్ కర్రిబాబి, నడిపల్లి గణేష్, నడిపల్లి బోసు బాబు, కర్రిజోగినాయుడు, మార్తూరు అజయ్ అభినందించారు.

కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల చేయూత


కలుసుకున్న ఎఎంఎఎల్ కాలేజీ పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి-అనకాపల్లి : తాము చదువుకున్న కళాశాల అభివృద్ధిలో తాము భాగస్వామలమౌతామని ఎఎంఎఎల్ 1982- 85 సైన్స్ గ్రాడ్యుయేషన్ పూర్వ విద్యార్థులు వెల్లడించారు.సోమవారం దువ్వాడ సమీపంలో జరిగిన ఆత్మీయ కలయికలోరికా, ఇంగ్లాండ్ తదితర ప్రాంతాలతో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి స్నేహితులను కలిసేందుకు వచ్చి, రోజంతా సందడిగా గడిపారు. అమెరికా నుండి వచ్చిన ఆర్.భీమారావు కళాశాలలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అంగీకరించారు. యూకే నుండి వచ్చిన గీత, రాష్ట్ర వెలమ సంక్షేమ ఛైర్మన్ టెక్కలి నాయుడు బాబు, జిల్లా వైద్య ఉద్యోగుల అధ్యక్షులు మాదేటి పరమేశ్వరరావు, అటవీశాఖ అధికారి జె గణేష్, కొణతాల రామచంద్రం, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.తదుపరి కలయిక ఎఎంఎఎల్ కాలేజీలో జరుపుకోవాలని నిర్ణయించినట్లు పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు బొడ్డేడ అప్పారావు తెలిపారు.

అబ్దుల్ కలాంకు ఘననివాళి


కలాం విగ్రహానికి నివాళులర్పిస్తున్న రత్నాకర్, తదితరులు

ప్రజాశక్తి-అనకాపల్లి :పట్టణంలో జార్జి క్లబ్ దగ్గర అబ్దుల్ కలాం విగ్రహానికి వైసిపి పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అబ్దుల్ కలాం సేవా సంఘం వ్యవస్థాపక ఛైర్మన్ ఆళ్ళ ప్రవీణ్‌కుమార్, మహిళ అధ్యక్షురాలుగంగలకుర్తి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 80వ వార్డు ఇన్‌ఛార్జి కొణతాల భాస్కర్, అనకాపల్లి ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్ బొట్టా చిన్నియాదవ్, జగన్నాథ స్వామి ట్రస్ట్‌బోర్డ్ ఛైర్మన్ దాడి ఈశ్వరరావు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ శిల్లరశెట్టి బాబి, విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ జిల్లా కమిటీ సభ్యుడు రేబాక మధుబాబు, బొడ్డపాటి చిన్న రాజారావు, పెంటకోట సాగర్, బండి అప్పారావు, మాజీ కౌన్సిలర్ బొబ్బిలి గోవిందరావు పాల్గొన్నారు.

18న 'సహకార' పరిరక్షణ సదస్సు


ఆహ్వానాన్ని అందజేస్తున్న రైతుసంఘం నేతలు

ప్రజాశక్తి- కశింకోట : సహకార రంగాన్ని కాపాడుకుందామని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కర్రి అప్పారావు అన్నారు. ఈనెల 18న ఉదయం 10 గంటలకు ఆర్‌టిసి కాంప్లెక్స్ ఎదురుగా కార్మిక కర్షక భవన్‌లో 'అందరి కోసం ఒక్కరు ఒక్కరి కోసం అందరు' నినాదంతో సహకార సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం మండలంలోని నరిసింగబిల్లి సహకార బ్యాంకు ఉద్యోగులు, సిబ్బందిని కలిసి సదస్సుకు రావాలని ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, పెట్టుబడిదారీ విధానానికి ప్రత్యామ్నాయంగా సకలజనుల సౌభాగ్యం కోసం సహకార ఉద్యమం పుట్టి, పనిచేస్తోందన్నారు దేశానికి వెన్నుముక రైతాంగానికి 70 శాతం పంట రుణాలను, 50 శాతం ఎరువులను 70 శాతం పాల ఉత్పత్తిని సహకార రంగం అందిస్తోందని, ప్రపంచం ఆర్థిక సంక్షోభం ఎదుర్కొన్న సమయాలలో ప్రజలను కాపాడడంలో సహకార సంఘం ప్రముఖ పాత్ర పోషించిందన్నారు. అటువంటి సహకారంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు కానుకగా సమర్పించాలని నిర్ణయించు కున్న ప్రస్తుత పరిస్థితుల్లో సహకార రంగాన్ని కాపాడుకోవడం కోసం సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సహకార రంగ నిపుణులు, రైతు సంఘాల నాయకులు ఈ సదస్సులో పాల్గొంటారని, రైతులు ఉద్యోగులు పాల్గొని సదస్సు జయప్రదం చేయాలని కోరారు. పిఎసిఎస్ సొసైటీలలో పనిచేస్తున్న కార్మికులను ఉద్యోగులను కలిసి సదస్సుకు ఆహ్వానించినట్లు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు,జిల్లా కోశాధికారి గండి నాయుడు బాబు తెలిపారు. రాబోయే కాలంలో సహకారరంగాన్ని పరిరక్షించుకోవడం కోసం రైతులు, ఉద్యోగులు, ప్రజల్ని చైతన్యపరిచి ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమాయత్తం చేయడమే సదస్సు లక్ష్యమన్నారు.

ఆకట్టుకుంటున్న ఆహ్వాన నాటికోత్సవాలు


ఖరీదైన జైల్లు నాటికలోని ఒక సన్నివేశం

ప్రజాశక్తి-.అనకాపల్లి : దసరా ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని గవరపాలెం కనకదుర్గమ్మ ఆలయం ఆధ్వర్యంలో గౌరీ సేవా సంఘం, మళ్ల జగన్నాథం కల్యాణ మండపంలో తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటకోత్సవాలు జరుగుతున్నాయి. ఆదివారం రాత్రి అరవింద ఆర్ట్స్ తాడేపల్లి వారు ప్రదర్శించిన జరుగుతున్న నాటిక, కరీంనగర్ చైతన్య కళాభారతి ప్రదర్శించిన ఖరీదైన జైల్లు నాటికలు ప్రేక్షకులను కట్టి పడేసాయి. వృద్ధాప్యంలో తల్లిదండ్రులకు ఆసరా ఉండాల్సిన పిల్లలు, వారిని పట్టించుకోకుంటే ఆఖరి మజిలీలో వారి మనుగడ, ఆర్థికపరిస్థితి ఏమిటనే ఇతివృత్తంతో వద్దులు తస్మాత్ జాగ్రత్త అనే హెచ్చరికతో సాగిన ఈ నాటిక వృద్ధులను, యువతను ఆలోచింపజేసింది.

మనిషిగా పుట్టి సమాజానికి సేవ చేయాలని, లేకుంటే గొడ్డుకు మనిషికి తేడా ఏమిటనే ఇతివృత్తంతో కరీంనగర్ చైతన్య కళాభారతి ప్రదర్శించిన ఖరీదైన జైల్లు ప్రేక్షకులను అలరించింది. రెండు నాటికల్లోనూ నటీనటులు తమ పాత్రలకు జీవం పోయడం ద్వారా నాటకాలకు పునరుజ్జీవాన్ని తెచ్చారు. నాటికల అనంతరం నటీనటులు, సాంకేతిక వర్గాన్ని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు సత్కరించారు. ఈ నెల 19వరకు నాటిక పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

కొనసాగుతున్న ఎంవిఆర్ ఉచిత తీర్థయాత్ర


బస్సు యాత్ర ప్రారంభిస్తున్న సతీష్

ప్రజాశక్తి-అనకాపల్లి : మండలంలోని చిన్న సంపతిపురం భక్తులతో సింహాచలం, అన్నవరం, కనకమహాలక్ష్మి తీర్థయాత్రల సందర్శనకు వెళ్లిన ఎంవిఆర్ ఉచిత తీర్థయాత్ర బస్సును ఆయన తనయుడు ముత్యాల సతీష్ ప్రారంభించారు. భక్తులకు అల్పాహారం, భోజన సదుపాయం కల్పించి, తీర్థయాత్రల సందర్శన తీసుకెళ్లి, తిరిగి వారి స్వగ్రామాల్లో దింపనున్నారు. కార్యక్రమంలో సంజు టీం సభ్యులు పాల్గొన్నారు.

'తానా' అవార్డు గ్రహీతకు సత్కారం



బులుసు వెంకటేశ్వరరావును సత్కరిస్తున్న ఎంపీ సత్యవతి

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక వివేకానంద ఫంక్షన్ హాల్‌లో ఆంధ్ర పద్య కవిత సదస్సు ఆధ్వర్యంలో తానా పోటీల అవార్డు గ్రహీత బులుసు వెంకటేశ్వరరావును అభినందించి, సత్కరించారు. అనకాపల్లి ఎంపీ డాక్టర్ బివి.సత్యవతి, డాక్టర్ విష్ణుమూర్తి దంపతులు పాల్గొని వెంకటేశ్వరరావును అభినందించారు. అనంతరం ఎంపీ దంపతులను ఆంధ్రపద్య కవిత సదస్సు నిర్వాహకులు ఎ సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వరరావు, అద్దంకి శ్రీనివాసరావు, ముత్యాల నాయుడు, కోటారావు మాస్టర్ పాల్గొన్నారు.

జిల్లా రవాణా అధికారిగా మనోహర్

ప్రజాశక్తి- అనకాపల్లి : జిల్లా రవాణా శాఖ అధికారిగా నియమితులైన జి మనోహర్ సోమవారం బాధ్యతలు ఉద్యోగచేపట్టారు. గ్రూప్-1 సర్వీసులో డైరెక్ట్‌గా నియమితులైన మనోహర్ స్వస్థలం సాలూరు కాగా, ప్రథమ పోస్టింగు అనకాపల్లికి వేశారు. సోమవారం విధుల్లో చేరిన మనోహర్‌ను జిల్లా రవాణా శాఖ సిబ్బంది అభినందించారు.

బీమా తక్షణ సాయం అందజేత



బీమా సాయం అందజేస్తున్న జానీ

ప్రజాశక్తి- అనకాపల్లి : 82వ వార్డు అంజయ్య కాలనీలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన శీలంశెట్టి వెంకటరావు కుటుంబానికి వైఎస్ఆర్ బీమా తక్షణసాయంగా రూ.పది వేలను మృతుని భార్య శోభారాణికి వైసిపి పట్టణశాఖ అధ్యక్షుడు, వార్డు ఇన్‌ఛార్జి మందపాటి జానకిరామరాజు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, పార్టీ నాయకుడు అలుమల్ల జయరామ్, సచివాలయ కార్యదర్శి గాడి శ్రీను, చవితిన సతీష్, సన్యాసిరావు, వాలంటీర్ భవాని పాల్గొన్నారు.

గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపిపి

ప్రజాశక్తి -కశింకోట : విశాఖ డెయిరీ నిధులతో కశింకోటలో గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి సోమవారం ఎంపిపి కలగా లక్ష్మి గున్నయ్యనాయుడు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో డెయిరీ డైరెక్టర్ మలసాల రమణారావు ఆర్ఇసిఎస్ వైస్ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, పాల సంఘం అధ్యక్షులు పరవాడ రాము, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కరక సోమినాయుడు, సర్పంచి కరక రాజ్యలక్ష్మి శేషు, ఎంపిటిసి లక్ష్మీరాజు, మాజీ సర్పంచ్ పరవాడ వరాలమ్మ, మాజీ ఎంపిటిసి కరక రాజు, మాజీ ఉపసర్పంచ్ ఓమ్మి గంగు నాయుడు పాల సంఘ సభ్యులు పాల్గొన్నారు

అనకాపల్లిని కరువు జిల్లాగా ప్రకటించాలి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద

ప్రజాశక్తి- అనకాపల్లి : అనకాపల్లిని కరువు జిల్లాగా ప్రకటించాలని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతేడాది కంటే 66శాతం తక్కువ వర్షపాతం నమోదుతో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో వేలాది మంది రైతులు పంటలను నష్టపోయి నష్టాల ఊబిలో కూరుకుపోయారన్నారు. వైసిపి మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు జగన్ మోహన్ రెడ్డి భజన తప్ప రైతులు భాధలు పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు చంద్రబాబు, లోకేష్, పవన్‌లను విమర్శించడం తప్ప జిల్లా సమస్యలపై దృష్టి పెట్టే యావ లేదన్నారు. గతేడాది కూడా జిల్లాలో వర్షాభావంతో వేలాది ఎకరాల్లో పంట నష్టపోతే,పైసా పంటల బీమా వర్తించలేదన్నారు.కార్యక్రమంలో నియోజక వర్గ పరిశీలీకులు బొర్రా నాగ రాజు, పచ్చికూర రాము, షేక్ బాబర్, తలారి లక్ష్మి ప్రసాద్, చిదిరెడ్డి శ్రీనివాసరావు, నాగరాజు, మువ్వల సూర్య పాల్గొన్నారు.

'బూడి'కి బుద్ధి చెప్పేందుకు సిద్ధం : పైలా



మాట్లాడుతున్న టిడిపి నేత ప్రసాదరావు

ప్రజాశక్తి- కె కోటపాడు : మాడుగుల నియోజకవర్గంలో టిడిపి తరపున సామాన్య కార్యకర్త అసెంబ్లీ బరిలో నిలిచినా, బూడి ఓటమి ఖాయమని టిడిపి నియోజకవర్గ నేత పైలా ప్రసాదరావు అన్నారు. టిడిపి, తన సత్తా తెలియాలంటే తన కుమార్తెను జెడ్‌పిటిసి పదవికి రాజీనామా చేయించి, ఇపుడే ఎన్నికలకు దిగాలని, ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుకు సవాల్ విసిరారు. సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ, తారువలో వైసిపి నేతలు, సచివాలయ ఉద్యోగులతో సమీక్ష సందర్భంగా మాడుగుల టిడిపి నేతలపైనా, అభ్యర్థి అంశంపైనా బూడి చేసిన వివాస్పద వ్యాఖ్యలపై పైలా తీవ్రంగా స్పందించారు. వచ్చే ఎన్నికల్లో మాడుగులలో ముత్యాలనాయుడు ఓటమి ఖాయమని,. సామాన్య టిడిపి కార్యకర్తను నిలబెట్టి మట్టికరిపిస్తామని హెచ్చరించారు. వాపును చూసి బలుపుగా బూడి భ్రమిస్తున్నారని, ముఖ్యమంత్రి లండన్ వెళితే కనీసం సిఎంఒలోక అడుగుపెట్టలేని అలంకారప్రాయమైన మంత్రి పదవిని అనుభవిస్తున్న విషయం అందరికీ తెలిసిందేనని ఆరోపించారు. ఉత్తరాంధ్రలో మెజార్టీ బిసిల ఆత్మవిశ్వాసాన్ని, అలంకారప్రాయమైన పదవి కోసం తాకట్టు పెట్టిన బూడి స్వార్థాన్ని ప్రజలు గుర్తించారని, త్వరలోనే బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో మండల టిడిపి అధ్యక్షులు రొంగలి మహేష్ పాల్గొన్నారు.

గిరిజనోత్పత్తులకు జాతీయస్థాయి మార్కెటింగ్



గిరిజన ఉత్పత్తులను పరిశీలిస్తున్న ఐటిడిఎ పిఒ సూరజ్‌గనోరే

ప్రజాశక్తి -రంపచోడవరం : గిరిజన, అటవీ ఉత్పత్తులకు జాతీయస్థాయిలో మార్కెటింగ్ సదుపాయం కల్పించనున్నట్లు రంపచోడవరం ఐటిడిఎ పిఒ సూరజ్ గనోరే అన్నారు. సోమవారం స్థానిక యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో కేంద్ర గిరిజన మంత్రిత్వశాఖ ట్రైఫాడ్ ద్వారా మార్కెటింగ్‌పై అవగాహనకు వందన్ వికాస కేంద్రాలు, మహిళా సమాఖ్యలకు అవగాహనను జ్యోతిప్రజ్వళనతో ప్రారంభించారు. ట్రైఫాడ్ రీజనల్ మేనేజర్ శ్రీనివాసరావు, జిసిసి, వెలుగు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పిఒ మాట్లాడుతూ, ఏజెన్సీలోని గిరిజన, అడవి ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి, ట్రైపాడ్ ఆధ్వర్యంలో వందన్ వికాస కేంద్రాల ద్వారా దేశవ్యాప్తంగా మార్కెటింగ్ సౌకర్యం కల్పించి, గిరిజన మహిళా సంఘాలను ఆర్థికాభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. గిరిజన ప్రాంతంలోని అడవి ఉత్పత్తులైన చింతపండు. చీపుర్లు, జీడిపప్పు, తేనె, జీడిపప్పు, పసుపు, సేంద్రియ రసాయనాలు తదితర అడవి ఉత్పత్తుల తయారీకి వెలుగు,. జిసిసి అధికారులు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని ఆదేశించారు.

కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ, ట్రైపాడ్ రీజనల్ మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని ఐటిడిఎల పరిధిలోని వందన వికాస కేంద్రాలు, మహిళా సంఘాలు తయారుచేస్తున్న అడవి ఉత్పత్తులను జాతీయస్థాయిలో ట్రైఫాడ్ ద్వారా మార్కెటింగ్ కల్పిస్తామన్నారు. నాణ్యమైన ఉత్పత్తులకు విదేశాల్లోనూ మార్కెటింగ్ జరిగేలా చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో జిసిసి డివిజనల్ మేనేజర్ జి.పార్వతీశ్వరరావు, వెలుగు ఎపిడి ఎ.శ్రీనివాసరావు. వెలుగు యాంకర్ పర్సన్ రామరాజు, జిసిసి సీనియర్ మేనేజర్ ముర్ల నాగ వెంకటరాజారెడ్డి, వైటిసి మేనేజర్ సుధీర్ పాల్గొన్నారు.

బాల్యవివాహాల అనర్థాలపై అవగాహన



కశింకోటలో ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు

ప్రజాశక్తి- కశింకోట : బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, వాటిని నిర్మూలించాలని కోరుతూ డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో స్థానిక వెలుగు కార్యాలయంలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మండల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు వేపాడ లక్ష్మి, ఎపిఎం ఎస్. శ్రీనివాసరావు, సిసిలు, విఒ ఎలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కె.కోటపాడు : స్థానిక సచివాలయంలో బాల్యవివాహాల వల్ల దుష్ప్రరిణామాలపై అంగన్వాడీ ఆశా వర్కర్లతో సమావేశం నిర్వహించారు. చౌడువాడ సర్పంచ్ దాడి ఎరుకునాయుడు మాట్లాడుతూ,. బాల్య వివాహాలపై తల్లిదండ్రులు అవగాహన కలిగి, వాటికి దూరంగా ఉండాలన్నారు. అనంతరం బాల్య వివాహాలు అరికడతామని ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు రొంగలి సూర్యనారాయణ, ఎంపిటిసి రాజేష్, కార్యదర్శి నక్క రామనాయుడు పాల్గొన్నారు.

దేవరాపల్లి : బాల్య వివాహాలను అరికట్టాలని ఎంపిపి కిలపర్తి రాజేశ్వరి అన్నారు. సోమవారం ముషిడిపల్లిలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో బాల్య వివాహాల అనర్థాలపై అవగాహన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సిహెచ్ సుబ్బలక్ష్మి, వైసిపి మండల అధ్యక్షుడు బూరె బాబురావు, కొత్తూరు ముత్యాలమ్మపాలెం సర్పంచ్ గంధం రామకృష్ణ పాల్గొన్నారు.

భీమునిపట్నం : బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై సోమవారం భీమిలి మండలం దాకమర్రిలో అవగాహన కల్పించారు. బాల్య వివాహ రహిత ఇండియాలో భాగంగా సెర్ప్ సిఇఒ ప్రసంగాన్ని జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా లైవ్‌లో వినిపించారు. ఎంపిపి దంతులూరి వాసు రాజు, సర్పంచ్ చెల్లూరి పైడప్పడు, ఎంపిటిసి సభ్యులు నగేష్‌బాబు, ఎండిఒ పి.వెంకటరమణ, ఇఒపిఆర్‌డి అప్పలరాజు, ఎపిఎం రంగారావు, పంచాయతీ కార్యదర్శి రఘునాథ బాబు, వైసిపి మండల అధ్యక్షులు గాడు శ్రీను తదితరులు పాల్గొన్నారు. మా పిల్లలకు బాల్య వివాహాలు చేయబోమంటూ ఎస్‌హెచ్‌జి సభ్యులు పుస్తకాల్లో తీర్మానం చేశారు. ప్రతిజ్ఞ కూడా చేశారు.

పద్మనాభం : పద్మనాభం మండల కాంప్లెక్స్‌లోని వెలుగు కార్యాలయం నుంచి పద్మనాభం జంక్షన్ మీదుగా మండల మహిళా సంఘాల సభ్యులు సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఎం ప్రభాకర్ మాట్లాడుతూ, ఆడ పిల్లలకు 18, మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తరువాత వివాహలు చేయాలన్నారు. ప్రతి గ్రామ కమిటీలో బాల్య వివాహలకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలని చెప్పారు ఈ కార్యక్రమంలో డిపిఎం వైదేహి, సిసిలు పాల్గొన్నారు.

ఎంవిపి.కాలనీ : బాల్య వివాహ రహిత సమాజాన్ని నిర్మించాలని డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ శోభారాణి అన్నారు. సోమవారం డిఆర్‌డిఎ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో బాల్య వివాహాల రహిత ఆంధ్రప్రదేశ్ తయారీకి తమ వంతు బాధ్యత వహిస్తామని స్వయం సహాయక సంఘాలు ప్రతిజ్ఞ చేశాయి. అనంతరం శోభారాణి మాట్లాడుతూ బాల్య వివాహం వల్ల జరిగే దుష్పరిణామాలను అందరికీ తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో డివిజనల్ అభివృద్ధి అధికారి పూర్ణిమాదేవి పాల్గొన్నారు.



దేవరాపల్లిలో అవగాహన ర్యాల

నక్కపల్లి: మండలంలోని వేంపాడులో చైల్డ్ మ్యారేజి ఫ్రీ ఇండియా కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూకరత్నం, ఎంపీటీసీ సభ్యులు కుంచే మధు, అప్పలరాజు పాల్గొన్నారు .

గొలుగొండ: ఏఎల్‌పురంలో సర్పంచ్ లోచల సుజాత ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై అంగన్వాడీలు ర్యాలీ నిర్వహించారు.ఏఎల్‌పురం అంగన్వాడి కార్యకర్తలు మంగతాయి, శ్రీదేవి, రమణమ్మ, సత్యవలి పాల్గొన్నారు.

రోలుగుంట: కొవ్వూరు గ్రామ సచివాలయం పరిధిలో బాల్య వివాహాల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపిపి యర్రంశెట్టి శ్రీనివాసరావు, సర్పంచ్ కాంతమ్మ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళ సంరక్షణ కార్యదర్శి వరలక్ష్మి, వలంటీర్లు పాల్గొన్నారు.

వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి- నక్కపల్లి: వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ రైతులకు సూచించారు .మండలంలోని సోమవారం చీడిక, డొంకాడ, దోసలపాడు ,జి.జగన్నాధపురం గ్రామాల్లో క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా వరి పొలాలను పరిశీలించారు. వరి లో పాచి తెగులు గుర్తించారు. పొటాష్ ఎరువులు వాడటంతో తెగుళ్లను తట్టుకునే శక్తి మొక్కకు పెరుగు తుందన్నారు. వరిలో తప్పనిసరిగా ఎకరాకు 30నుంచి 35 కిలోల వరకు పొటాష్ వేయాలని సూచించారు.యూరియా ఎరువులను మోతాదుకు మించి వాడడం ద్వారా చీడపీడల ఉద్ధృతి పెరిగే అవకాశం ఉందన్నారు.ప్రస్తుతం పొడ తెగులు, ఆకు మడత వ్యాపిస్తుందన్నారు . పొడతెగులు నివారణకు హెక్సాకొనజోల్ మందు ఎకరానికి 400 మిల్లీలీటర్లు చొప్పున, ఆకుమడత నివారణకు క్లోరోపైరిఫోస్ 500 మిల్లీ లీటర్లు కలిపి పిచికారి చేసుకోవడం ద్వారా తెగులు ఉధృతి పెరగకుండా అరికట్ట వచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సహాయ వ్యవసాయ అధికారులు సత్యనారాయణ, సన్యాసి నాయుడు, రుఫియా,రైతులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్

జనసేన నేత హౌస్ అరెస్టు

ప్రజాశక్తి -కొత్తకోట:చలో పరవాడ కార్యక్రమాన్ని ప్రకటించిన జనసేన పార్టీ చోడవరం ఇన్ ఛార్జ్ పి విఎస్ఎన్ రాజును ఆదివారం అర్ధ రాత్రి పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. కొత్తకోట స్వగృహంలో ఉన్న ఆయనను 151 సీఆర్ పిసి సెక్షన్ కింద రోలుగుంట ఎస్ఐ నాగ కార్తీక్, పోలీస్ సిబ్బంది ఆయనను హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ,ముఖ్యమంత్రి జగన్‌ను కలవడానికి వెళ్ళ బోతున్న త నను హౌస్ అరెస్టు చేయడం దారుణమన్నారు. రైతుల గోడు ప్రభుత్వానికి పట్టదా? ప్రజాసమస్యలు ముఖ్య మంత్రి కి చెప్పకూడదా అని ప్రశ్నించారు.

బాధితులకు సరుకుల పంపిణీ

ప్రజాశక్తి-గొలుగొండ:అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయి కట్టుబట్టలతో మిగిలిన గొలుగొండ మండలం గుండుపాల గ్రామానికి చెందిన రెండు కుటుంబాలకు నర్సీపట్నంకు చెందిన వైసిపి నాయకులు వీరమాచినేని శ్రీనివాసరావు(కన్ను శ్రీను) అండగా నిలిచారు. మూడు రోజుల క్రితం సంబంధించిన అగ్ని ప్రమాదంలో గుండుపాలకు చెందిన పంపన బోయిన రాజబాబు, తాతాలు అనే ఇద్దరు వ్యక్తులకు చెందిన తాటాకు ఇళ్ళు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న నర్సీపట్నంకు చెందిన కన్ను శ్రీను సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. సోమవారం గ్రామానికి వెళ్లి గ్రామ సర్పంచ్ జోగా రామకృష్ణ, గ్రామ పెద్దల సమక్షంలో ఆహార సామాగ్రి, వస్త్రాలు, దుప్పట్లు, బాధిత కుటుంబాలకు సహాయంగా అందజేశారు.



సరుకులు పంపిణీ శ్రీనివాసరావు



ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

యుటిఎఫ్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-కోటవురట్ల:ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) పని చేస్తుందని నూతన అధ్యక్షులు జవ్వాది నర్సింగరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు అప్పలరాజు ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నికైంది. గౌరవాధ్యక్షునిగా అడిగర్ల సత్యనారాయణ, అధ్యక్షునిగా జవ్వాది నర్సింగరావు, ప్రధాన కార్యదర్శిగా జే వి ప్రసాద్, సహాధ్యక్షులుగా ఏ ఎన్ వి లోకరాజు, క్రాంతి మేడం, కోశాధికారిగా సంతోష్, కార్యదర్శిలుగా ఎం.చిట్టియ్య, జి ఈశ్వరరావు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పలుచోట్ల జగనన్న ఆరోగ్య సురక్ష



మాడుగులలో మందులు అందజేస్తున్న ఎంపిపి

ప్రజాశక్తి- మాడుగుల: మండలంలో సత్యవరం గ్రామ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఎంపీపీ రామధర్మజ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, ఆరోగ్య సురక్షలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఉచిత సేవలు పొందాలని రామధర్మజ కోరారు. నేత్ర వైద్యులు నాగలక్ష్మి 104 మందికి కంటి పరీక్షలు జరిపి 15 మందికి కళ్ళజోళ్ళు ఇచ్చినట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ జెర్రిపోతుల నాగమణి రామారావులు పాల్గొన్నారు.

కోటవురట్ల:మండలంలో రాజుపేట సచివాలయ పరిధిలో జగన్ ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. 350 మంది రోగులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.

గొలుగొండ:పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్‌నాయుడు, గొలుగొండ ఎంపిపి గజ్జలపు మణికుమారి అన్నారు. సోమవారం గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఏఎల్‌పురంలో వైసిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు, సర్పంచ్ లోచల సుజాత ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 800 మందికి వైద్య సేవలు అందించారు. వైస్ ఎంపీపీ సుర్ల ఆదినారాయణ(బాబ్జి), వైద్యాధికారి గాయత్రి పాల్గొన్నారు.

అనకాపల్లి : పట్టణంలోని 83వ వార్డు కోట్నివీధి పిహెచ్‌సితోపాటు, మండలంలోని చింతనిప్పుల అగ్రహారం, దిబ్బపాలెం ఆరోగ్య సురక్ష శిబిరాల్లో వైసిపి పట్టణ శాఖ అధ్యక్షులు, జెసిఎస్‌కన్వీనర్ మందపాటి జానకిరామరాజు, ఎంపిపి గొర్లి సూరిబాబు పాల్గొన్నారు. 83వ వార్డు కార్పొరేటర్ జాజుల ప్రసన్నలక్ష్మి రమేష్, కోరుకొండ రాఘవ, వైద్యాధికారి డాక్టర్ కె ఆదిలక్ష్మి, జివిఎంసి వైద్యాధికారి డాక్టర్ వై.రజని, అందే నాగేశ్వరరావు, వీరబాబు, ఎంపిడిఒ నరసింహారావు, ఇఒపిఆర్‌డి ధర్మారావు, సర్పంచ్‌లు కొల్లిమల్ల గోవిందరావు, పీలా ఉషాఅప్పారావు, పాల్గొన్నారు.

మునగపాక రూరల్: మండలంలోని చెర్లోపాలెం గ్రామంలో ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు ప్రారంభించారు. సచివాలయ పరిధిలోనా మడక పాలెం, రామగిరి, నరేంద్రపురం రోగులు వైద్యసేవలు పొందారు.డిసిసిబి మాజీ అధ్యక్షులు సుకుమార్ వర్మ, ఎంపిపిమళ్ల జయలక్ష్మి , జెడ్‌పిటిసి పెంటకోట సోమ సత్యనారాయణ, ఎంపిడిఒ మన్మధరావు, మండల వైసిపి అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, సర్పంచులు అప్పికొండ సత్యవతి , జాజుల వెంకటరమణ, వైస్ ఎంపీపీ బోజా వెంకటలక్ష్మి, పిల్లి అప్పారావు, కాండ్రేగుల జగన్, బోజా శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

దేవరాపల్లి : ముషిడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎంపిపి కిలపర్తి రాజేశ్వరి సందర్శించారు. పిహెచ్‌సి డాక్టర్ ఇ.పూజ్యమేఘన ఆధ్వర్యంలో 332 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఎంపిడిఒ సిహెచ్ సుబ్బలక్ష్మి, ఇఒపిఆర్‌డి జి. సంతోషి నళిని, వైసిపి మండల అధ్యక్షుడు బాబురావు, ఎమ్.గోవింద, సర్పంచ్ రామకృష్ణ పాల్గొన్నారు.

ఎస్.రాయవరం:మండలంలో వాకపాడు గ్రామంలో జగన్ సురక్ష కార్యక్రమాన్ని గ్రామంలో ఎంపీపీ స్కూల్ నిర్వహించినట్టు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వాసంతి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మైడిపల్లి శ్రీను ప్రారంభించారు. ఎంపీడీవో ఎస్.రామచంద్రమూర్తి, ఎమ్మార్వో విజయ కుమార్, వైద్యులు పాల్గొన్నారు.

పద్మనాభం : మండలంలోని అనంతవరంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రాంగణంలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ జి.లక్ష్మి ఆధ్వర్యాన నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి కె.రాంబాబు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అప్పలరాజు, నాయకులు జిపివై.నాయుడు, సత్యనారాయణ, చంద్రరావు పాల్గొన్నారు.

సీతమ్మధార : జివిఎంసి 24వార్డు పరిధి రేసపువానిపాలెంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, నాయకులు మురళీకృష్ణారెడ్డి, ఎం.సునీల్, దల్లి రామకృష్ణారెడ్డి, కె.చిన్న పాల్గొన్నారు.

మాధవధార : 51వ వార్డులోని మాధవస్వామి కల్యాణ మండపంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో ఎపిడి పద్మావతి, డాక్టర్ వెంకటేష్, అడ్మిన్ కోటి,బకళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పైడి శ్రీను, దిడ్డి రమేష్, బి.తిరుమలరావు, మెట్ట దమయంతి, శ్యామ్, గణేష్, వినోద్, అప్పలనాయుడు ధర్మవతి, రాణి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గోపాలపట్నం : గోపాలపట్నం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని జివిఎంసి కో-ఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవితేజ, నాయకులు గునిశెట్టి శ్రీనివాసరావు, జి.అప్పలస్వామినాయుడు, గేదెల మురళీకృష్ణ, స్వామినాయుడు, బురెడ్డి గోపి, దేరెడ్ల సత్యనారాయణరెడ్డి, కంపర కోటేశ్వరరావు, పూటపల్లి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

ఉక్కునగరం : జివిఎంసి 87వ వార్డు పరిధి కణితి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ప్రారంభించారు. కళింగ వీధి సచివాలయం పరిధిలోని ప్రజలకు డాక్టర్లు వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పొందూరు సింహచలం, వైసిపి నాయకులు ఎన్నేటి రమణ, కోమటి శ్రీనివాసరావు, బొడ్డ గోవింద్, ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం : ఆనందపురం మండలం గండిగుండం సచివాలయంలో సర్పంచ్ శ్రీను ఆధ్వర్యాన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సుమారు 590 మందికి తనిఖీలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి పద్మ, డాక్టర్లు గంగునాయుడు, సాంబమూర్తి, పాల్గొన్నారు.

పిఎం పాలెం : జివిఎంసి ఆరో వార్డు పరిధి కొమ్మాదిలోని అమరావతినగర్ యుపిహెచ్‌సిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ మల్లికార్జునరావు, జివిఎంసి కమిషనర్ సాయికాంత్‌వర్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌ఒ జగదీశ్వరరావు, జోనల్ కమిషనర్ కె.కనకమహాలక్ష్మి, ఎఎంహెచ్‌ఒ పి.కిషోర్, వైసిపి నాయకులు పోతిన హనుమంతురావు, బొట్ట అప్పలరాజు, గుంటుబోయిన సంజీవ్ కుమార్, పోతిన మూర్తిబాబు, పోతిన శ్రీనివాస్, పిల్లా కృష్ణమూర్తిపాత్రుడు, మొజ్జడ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవ : 13వ వార్డు పరిధి ఆరిలోవకాలనీ, చివరి బస్టాపు వద్ద గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. 300 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత, వైసిపి నాయకులు సత్యనారాయణ, డిపిఆర్‌ఒ ప్రసాద్, వైద్యులు డాక్టర్ సుమన్ పాల్గొన్నారు.



దగ్ధమవుతున్న షాపు

ఐరన్ షాపులో అగ్ని ప్రమాదం

- రూ.15 లక్షలు నష్టం

ప్రజాశక్తి-ఎస్.రాయవరం:మండలంలో వ్యాపార కేంద్రమైన అడ్డురోడ్డులోని ఐరన్ షాపులో అగ్ని ప్రమాదం సంభవించిందని షాపు యజమాని దొండపాటి గుప్తా తెలిపారు. గుప్తా ఇచ్చిన సమాచారం మేరకు... ఆదివారం రాత్రి పది గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా షాపులో మంటలు చెలరేగాయన్నారు. షాపులోని హార్డువేర్‌కి సంబంధించిన వస్తువులు, పెయింటింగ్‌కి సంబందించిన మెషినరీ, పెయింట్స్ కి అంటుకోవడంతో మంటలు ఒక్కసారిగా ఎగిసి పడ్డాయని ఆయన తెలిపారు. నక్కపల్లి అగ్నిమాపక సిబ్బంది, గ్రామస్థుల సహకారంతో మంటలు అదుపులోకి తీసుకు వచ్చారు. ఈ ప్రమాదంతో సుమారు పది హేనూ లక్షల ఆస్థి నష్టం వాటిల్లినట్లు షాప్ యాజమని గుప్తా తెలిపారు. ఘటనా స్థలాన్ని ఎస్ఐ పసాద్‌రావు సందర్శించారు. ప్రమాదంపై ఆరా తీశారు.



గొలుగొండలో చవువుతున్న విద్యార్థులు

గ్రంథాలయాలపై అవగాహన

గొలుగొండ:దసరా సెలవుల సందర్భంగా శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి ఎన్.రాజుబాబు ఆధ్వర్యంలో బుక్ రీడింగ్, స్టోరీ టెల్లింగ్, మ్యూజికల్ చైర్ గేమ్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 14 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్:స్థానిక శాఖా గ్రంథాల యంలో చదవడం మాకిష్టం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. విద్యార్థులతో పుస్తకాలను చదివించారు. పుస్తక సమీక్ష కథలు చెప్పించారు. విశ్రాంత సీనియర్ గ్రంథాలయాధికారి జి.మురళీకృష్ణ విద్యార్థులకు గ్రంథాలయాల ఉపయోగాలపై వివరించారు. విశ్రాంతి వ్యాయామ ఉపాధ్యాయులు పి.ప్రభాకరరావు గేమ్స్ ఆడించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవాలతో సిఎం బిజీబిజీ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : సిఎం జగన్మోహన్ రెడ్డి పర్యటన విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో సోమవారం బిజీబిజీగా సాగింది. తొలుత విశాఖపట్నం ఐటి హిల్స్‌లో నిర్మితమైన ఇన్ఫోసిస్ భవనాన్ని సిఎం ప్రారంభించారు. అక్కడి సిబ్బందితో మాట్లాడారు. అనంతరం అనకాపల్లి జిల్లా పరవాడ జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో యుజియో స్టెరైల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని, అచ్యుతాపురం ఎపి సెజ్‌లో లారస్ ల్యాబ్స్ యూనిట్ - 2 ఫార్ములేషన్ బ్లాక్‌ను ఆయా చోట్లకు వెళ్లి ప్రారంభించారు. రూ.300.78 కోట్లతో నిర్మించిన స్టెరైల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఫార్మా, బయోటెక్ యూనిట్ల ద్వారా 800 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు లభించనున్నట్టు, రూ.421.70 కోట్లతో అచ్యుతాపురంలో నిర్మించిన లారస్ యూనిట్ ద్వారా 600 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు లభించనున్నట్టు తెలుస్తోంది.

బీచ్ క్లీనింగ్ మిషన్లు ప్రారంభం

విశాఖ నగరంలో బీచ్‌లను శుభ్రపరిచేందుకు సుమారు రూ.13 కోట్ల వ్యయంతో సమకూర్చిన ఆధునిక బీచ్ క్లీనింగ్ మెషిన్లను సిఎం ప్రారంభించారు. మధురవాడ ఐటి సెజ్ హిల్ నెంబర్ 3లో జివిఎంసి ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఒక వాహనాన్ని అధిరోహించి డ్రైవర్ కూర్చున్న చోట కేబిన్‌తో పాటు ఎయిర్ కండిషన్ ఏర్పాటు చేయాలని అధికారులకు, వాహనాల తయారీ సంస్థ ప్రతినిధులకు సూచించారు. విశాఖ నగరానికి సముద్రతీరం తలమానికమని, ఈ సముద్ర తీర పరిశుభ్రతకు, పరిరక్షణకు ఆధునికతతో కూడిన బీచ్ క్లీనింగ్ మెషిన్ వాహనాలు ఎంతో అవసరమని అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ, మంత్రులు అమర్‌నాథ్, మంత్రి అదిమూలపు సురేష్, విడదల రజని, ఉమ్మడి విశాఖ జిల్లా సమన్వయకర్త వైవి.సుబ్బారెడ్డి, నగర మేయర్ గోలగాని హరి వెంకట కుమారి, శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వాసుపల్లి గణేష్ కుమార్, ఎంఎల్‌సిలు వరుదు కల్యాణి, వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, పామ్ టెక్ సంస్థ మేనేజర్ పంకజ్ మల్హోత్రా, జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున పాల్గొన్నారు.





లారస్ ల్యాబ్స్ యూనిట్ 2 ఫార్ములేషన్ బ్లాక్‌ను ప్రారంభిస్తున్న సిఎం జగన్



నినాదాలు చేస్తున్న కార్మికులు

ఆన్‌లైన్ ఆటో కార్మికుల సమస్యలపై ధర్నా

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఆన్‌లైన్ ఆధారిత ఓలా, ఉబర్, రాపిడోలో పనిచేస్తున్న ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ విశాఖ ఆటో రిక్షా కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యాన జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సత్యనారాయణ మాట్లాడుతూ దాదాపుగా పది వేల మంది ఆటో కార్మికులు ఆన్‌లైన్ ఆధారంగా ప్రతిరోజూ సుమారు లక్ష మంది ప్రయాణికులను వారి వారి గమ్యస్థానాలకు చేరుస్తున్నారన్నారు. వారికి ఇవ్వాల్సిన ఛార్జీలను తగ్గించడంపై మండిపడ్డారు. గతంలో పాసింజర్లకు, డ్రైవర్లకు ప్రమాద బీమా ఇచ్చారని, వాటిని కూడా తొలగించారని తెలిపారు. ఎయిర్ పోర్టులో ఆటోలకు ఆన్‌లైన్ పికప్ ఆపడం సరికాదన్నారు. విమానంలో దిగిన సామాన్యులకు ఆటో అందుబాటులో లేకపోవడంతో అధిక మొత్తం చెల్లించి టాక్సీలో ప్రయాణించాల్సి వస్తోందన్నారు. తాజా నిర్ణయం అటు పాసింజర్లకు, ఇటు ఆటోడ్రైవర్లకు ఆర్థికంగా ఇబ్బందిగా మారిందన్నారు. ధర్నా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఓలా, ఉబర్, రాపిడో ఆన్‌లైన్ డ్రైవర్లు, నాయకులు శేషుబాబు, అప్పారావు, ప్రకాష్, నేతాజీ, వరప్రసాద్ పాల్గొన్నారు.



ప్రారంబిస్తున రామానాయుడు

టిడిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-చీడికాడ: మండలంలోని అప్పలరాజుపురం గ్రామంలో నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయంను మాడుగుల నియోజవర్గం ఆ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ నాయకులు, కార్యకర్తలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పోతల చిన్నం నాయుడు, ఎంపీటీసీ పైల ముత్యాలనాయుడు, మాజీ సర్పంచ్ కురచ కన్నం నాయుడు, గ్రామ అధ్యక్షులు కురచ సురేష్, కార్యదర్శ రామలింగస్వామి, అప్పలనాయుడు, బండారు దయాకర్ పాల్గొన్నారు.

డిసిసి అధ్యక్షుడు శ్రీనివాస్‌కు సన్మానం

ప్రజాశక్తి - మాడుగుల: మాడుగులలో అనకాపల్లి జిల్లా నూతన డిసిసి అధ్యక్షుడికి సన్మాన సభ నిర్వహించారు. సోమవారం మాడుగులలో దొర్ల వీధి చర్చ్ ఆవరణలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పడాల కొండలరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. అనకాపల్లి జిల్లా డీసీసీ నూతన అధ్యక్షుడిగా బొడ్డు శ్రీనివాస్ పేరును పార్టీ ఖరారు చేయడంతో ఆయనను పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముందుగా జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని ఈ సందర్భంగా కొండలరావు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పుట్టా అమరయ్య శెట్టి గుప్త, బి.రాజు, కేవీ సత్యనారాయణ, నూక అప్పారావు పాల్గొన్నారు.

బిఎస్‌పి ఆధ్వర్యాన ర్యాలీ

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: నర్సీపట్నం నియోజక వర్గంలో ఉన్న నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలను పాడేరు ఐటీడీఏ పరిధిలో చేర్చాలని బిఎస్పి నియోజకవర్గ ఇన్చార్జ్ బొట్టా నాగరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు గత నాలుగు రోజులుగా నాతవరం, గొలుగొండ మండలంలో ఉన్న ఆదివాసి గ్రామంలో బిఎస్పీ ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ యాత్ర నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, న్యాయంగా పొందాల్సిన గిరిజన హక్కులను నాన్ షెడ్యూల్ ఆదివాసీలు పొందలేకపోతున్నారని, ఈ బిల్లుకు వ్యతిరేకంగా మూడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఓట్ల కోసం ఆపేస్తున్నారని, ఇలా చేయడం మమ్మాటికి గిరిజనులను మోసం చేయడమే అవుతుందని దుయ్యబట్టారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ఏవో కి వినతిపత్రం పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వాడపల్లి సంజీవ్ వాడపల్లి, కన్వీనర్ కొల్లు గంగాధర్, చిరంజీవి, జిల్లా కన్వీనర్ .ఆనంద్, సూరిబాబు పాల్గొన్నారు.



ర్యాలీ చేపడుతున్న నేతలు



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న అప్పలరాజు

సహకార రంగాన్ని కాపాడుకుందాం

ప్రజాశక్తి-ఎస్.రాయవరం: సహకార రంగాన్ని కాపాడుకుందామని, ఈ మేరకు ఈ నెల 18న జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలనీ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలో పెద్దగుమ్మలూరు గ్రామంలో సిపిఎం నాయకుల మధ్య కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ,రాష్ట్రం లో 70శాతం రైతాంగం రుణపరిపతి కోసం సహకార రంగం పైనే ఆధారపడి ఉన్నారన్నారు. జిల్లాలో ఉన్న తాండవ, ఏటికొప్పాక, తుంపాల సుగర్ ఫ్యాక్టరీలతో సహా రాష్ట్రంలోని అన్ని సహకార షుగర్ ఫ్యాక్టరీలు మూతపడ్డాయన్నారు. మిగిలి ఉన్న గోవాడ సుగర్ ఫ్యాక్టరీ కూడా అప్పులు ఊబిలో కూరుకుపోయిందన్నారు. అనకాపల్లిలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ ఎం.సత్యనారాయణ, నాగేశ్వరరావు, కే.సుబ్బాజీ తదితరులు పాల్గొన్నారు.

సిఎంను కలిసిన వీసం

ప్రజాశక్తి -నక్కపల్లి: నక్కపల్లి డిగ్రీ కళాశాల భవన సముదాయ నిర్మాణాలకు శంకుస్థాపన చేసేందుకు తప్పనిసరిగా రావాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కోరినట్లు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ స్థానిక విలేకరులకు తెలిపారు .సోమవారం అనకాపల్లి జిల్లా పర్యటనకు వచ్చిన సీఎంను మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు .ఎన్నో ఏళ్ల నుంచి డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం నియోజకవర్గ విద్యార్థులు ఎదురుచూసారని ,పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు డిగ్రీ కళాశాల మంజూరు చేశారని తెలిపారు.



సిఎంను సత్కరిస్తున్న వీసం

రోడ్డు మరమ్మతు చేపట్టండి

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలో జోగుంపేట జంక్షన్ నుంచి సాలికమల్లవరం, పొగచెట్లపాలెం వెళ్లే రోడ్డుకు తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ,నాలుగేళ్ల కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఈ రోడ్డు పెద్ద పెద్ద గోతులు ఏర్పడటంతో ప్రయాణాలకు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. గర్భిణీలు ఆసుపత్రులకు తీసుకువెళ్లాలన్నా అవస్థలు పడే పరిస్థితి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు పాల్గొన్నారు.

టిడిపి నేతల వినూత్న నిరసనలు



మాట్లాడుతున్న అయ్యన్నపాత్రుడు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: చంద్రబాబు అరెస్టుపై మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు అయ్యన్నపాత్రుడు తన స్వగృహం వద్ద చేతులకు సంకెళ్లు వేసుకొని నిరసన చేపట్టారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఉద్యమాలు చేస్తుంటే వైసీపీ మంత్రులు వెగటుగా మాట్లాడటం మంచి పద్ధతి కాదని అయ్యన్న అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సైకో విధానాలు మానుకోవాలని, మూడు నెలల్లో రాష్ట్ర ప్రజలు జగన్ ని రాజకీయ సమాధి చేయబోతున్నారని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్, అయ్యన్న సతీమణి పద్మావతి, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చీడికాడ: మండలం కేంద్రంలో న్యాయానికి సంకెళ్లు కార్యక్రమంలో భాగంగా మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు ను ఆధారాలు లేకుండా తప్పుడు కేసులు పెట్టి అన్యాయంగా అరెస్టు చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సైకో ఆనందం అనుభవిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు పోతల చిన్నంనాయుడు, మాజీ ఎంపీపీ పోతుల రమణమ్మ పాల్గొన్నారు.

ఎస్.రాయవరం : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ టిడిపి సీనియర్ నాయకులు కందుల వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో న్యాయానికి సంకెళ్లు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు భేమరశెట్టీ శ్రీనివాసరావు, మండల మహిళా అధ్యక్షరాలు నాగలక్ష్మి, రమణ, ఆంజనేయులు పాల్గొన్నారు.

అనకాపల్లి : టిడిపి అధినేత చంద్రబాబు, ఇతర నేతలపై కక్షపూరితంగా కేసులుపెట్టి, వారికి అవినీతి మరకలను అంటించడం ద్వారా వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందాలని ముఖ్యమంత్రి జగన్ కుట్ర చేస్తున్నారని టిడిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు మండిపడ్డారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు వ్యతిరేకంగా సోమవారం శంకరం గ్రామంలో బుద్ధుని విగ్రహం వద్ద కళ్లకు గంతలు కట్టుకొని వినూత్న నిరసన తెలిపారు. బుద్ధుని బోధన వల్ల జగన్ రెడ్డికి, వారి మంత్రులు మానసిక స్థితి నుండి బయటపడి, మంచి బుద్ధి రావాలని కోరారు. పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, జిల్లా వాణిజ్య పన్నుల విభాగ అధ్యక్షులు నడిపల్లి గణేష్, జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ బాబర్, పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కుప్పిలి జగన్, టిఎన్‌టియుసి కార్యదర్శి బుద్ధ భువనేశ్వరరావు, డాక్టర్‌కె కెవిఎ.నారాయణరావు నడిపల్లి గణేశ్వరరావు పాల్గొన్నారు.